


# ప్రజా ప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 265, పేజీలు - 08

ఆదివారం, ఫిబ్రవరి 9, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# ఢిల్లీలో కమల వికాసం

## పీఠం చేజిక్కించుకున్న బీజేపీ

- బీజేపీ 48, ఆప్ 22 సీట్లు కైవసం
- కనీసం ఉనికిని చాటుకోలేకపోయిన కాంగ్రెస్
- ఓటమిని అంగీకరించిన ఆప్ - సుపరిపాలన గెలిచిందన్న మోదీ

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై బీజేపీ జెండా ఎగిరింది. 70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను దాటి 48 స్థానాలను కమలం పార్టీ కైవసం చేసుకుంది. 22 స్థానాలను ఆప్ సాధించింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచుకోకుండా చతికిలపడింది. ఎగ్జిట్ పోల్స్ లో చెప్పినట్టుగానే బీజేపీకి ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారు. ఢిల్లీ విజయంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఇప్పటికే భారత్ లో బీజేపీ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. దేశంలోని చాలా రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.

దక్షిణాది రాష్ట్రాలు తప్పిస్తే దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ బీజేపీ దాని మిత్ర పక్షాలతో కలిసి పాగా వేసింది. తాజాగా ఢిల్లీలో గెలిచి దేశంలోని 21 రాష్ట్రాలను బీజేపీ తన గుప్పిట్లో పెట్టుకుంది. దేశంలో మిత్ర రాష్ట్రాలతో కలిసి మొత్తం 21 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది.

### 'ఢిల్లీ అభివృద్ధి మా గ్యారంటీ'

ఢిల్లీలో అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయని ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఢిల్లీ ప్రజలు అందించిన అపారమైన ఆశీస్సులు, ప్రేమకు హృదయపూర్వక కృతజ్ఞతలు. బీజేపీకి చారిత్రక విజయాన్ని కట్టబెట్టిన ఢిల్లీ సోదరీమణులకు తల వంచి నమస్కరిస్తున్నా. ఢిల్లీని సమగ్రంగా అభివృద్ధిని చేయడానికి, ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడానికి మేము ఏ అవకాశాన్నీ వదులుకోమని హామీ ఇస్తున్నాం. ఢిల్లీ అభివృద్ధి మా గ్యారంటీ. ఢిల్లీవాసుల జీవన ప్రమాణాలు పెంచుతాం. వికసిత్ భారత్ నిర్మాణంలో ఢిల్లీ కీలక పాత్ర పోషిస్తుంది. ఇప్పుడు ఢిల్లీ ప్రజలకు సేవ చేయడానికి మరింత బలంగా అంకితభావంతో ముందుకు సాగుతాం' అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

### 'ఢిల్లీ అభివృద్ధి మా గ్యారంటీ'

ఢిల్లీలో అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయని ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఢిల్లీ ప్రజలు అందించిన అపారమైన ఆశీస్సులు, ప్రేమకు హృదయపూర్వక కృతజ్ఞతలు. బీజేపీకి చారిత్రక విజయాన్ని కట్టబెట్టిన ఢిల్లీ సోదరీమణులకు తల వంచి నమస్కరిస్తున్నా. ఢిల్లీని సమగ్రంగా అభివృద్ధిని చేయడానికి, ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడానికి మేము ఏ అవకాశాన్నీ వదులుకోమని హామీ ఇస్తున్నాం. ఢిల్లీ అభివృద్ధి మా గ్యారంటీ. ఢిల్లీవాసుల జీవన ప్రమాణాలు పెంచుతాం. వికసిత్ భారత్ నిర్మాణంలో ఢిల్లీ కీలక పాత్ర పోషిస్తుంది. ఇప్పుడు ఢిల్లీ ప్రజలకు సేవ చేయడానికి మరింత బలంగా అంకితభావంతోముందుకుసాగుతాం'అని మోదీ స్పష్టం చేశారు.

### ఓటమిని అంగీకరిస్తున్నాం.. బీజేపీకి అభినందనలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును తాము గౌరవి స్తున్నామని కేజ్రీవాల్ తెలిపారు. తాను స్వలాభం కోసం రాజకీయాల్లోకి రాలేదని.. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగానని చెప్పారు. ప్రజల కోసం ఎంతో కష్టపడి పని చేశానని వివరించారు. 10 సంవత్సరాలుగా విద్య, వైద్య మౌలిక సదుపాయాల కోసం ఎంతో కృషి చేసినట్లు స్పష్టం చేశారు. ఓవైపు బీజేపీ గూండాగిరిని ఎదురిస్తూనే మరోవైపు ఢిల్లీ ప్రజల అభివృద్ధి కోసం పని చేసినట్లు వివరించారు. ఇక ముందు కూడా ఢిల్లీ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా.. ప్రతిపక్షంలో ఉంటామన్నారు. ఎన్నికల్లో బీ జేపీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని కేజ్రీవాల్ చెప్పు కొచ్చారు. అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక అభ్యర్థి, కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



### 22 స్థానాలకే అంకితమైన ఆమ్ ఆద్మీ పార్టీ

ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండ గా బీజేపీ దాదాపుగా 47 సీట్లను గెలుచు కుంది. అయితే ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రం కేవలం 23 స్థానాలనే దక్కించుకో గలిగింది. కాంగ్రెస్ పార్టీ అయితే 2015, 2025 ఎన్నికల్లో లాగానే ఒక్క సీటును కూడా గెలుచుకోలేకపోయింది. అయితే ఎన్నికల ఫలితాలపై ఎన్నికల సంఘం ఇంకా అధికారికంగా ప్రకటన చేయలేదు. కానీ మరికాసేపట్లోనే బేజీపీ విజయాన్ని అధికారికంగా ప్రకటించనుంది.

### మార్పు కోసమే ఓటేశారన్న కాంగ్రెస్

అరవింద్ కేజ్రీవాల్, ఆ పార్టీపై ఉన్న ప్రజాభిప్రాయమే ఢిల్లీ ఎన్నికల ఫలితాలు అని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ప్రస్తుత పాలనతో ఢిల్లీ ప్రజలు విసిగిపోయారని, దీంతో మార్పునకు ఓటేశారని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన వారందరికీ అభినందనలు తెలుపుతూ, వారు మరింత కష్టపడాలని కోరారు. ఢిల్లీ ప్రజల తరపున తమ పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ ఫలితాలను– ప్రధాని మోదీ విధానాలకు సమర్థించినట్టు కాకుండా, కేజ్రీవాల్ మోసపూరిత రాజకీయాలను తిరస్కరించినట్టు గా చూడాలని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ అన్నారు.



## రేవంత్ మరో సాహసం

### - కేసీఆర్ అలర్ట్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ కేంద్రంగా హైకమాండ్ తో మంత్రాంగంలో ఆసక్తి కర నిర్ణయాలు వెలువడుతున్నాయి. కుల గణన పూర్తి చేయటం తమ భారీ సక్సెస్ గా ప్రభుత్వం భావిస్తోంది. ఇదే సమయంలో ఆర్థికంగా కష్టాలు ఉన్నా రుణమాఫీ, రైతు భరోసా వంటి వాటి అమలు ద్వారా ప్రజల్లో సానుకూలత పెరిగిందనే అంచనాతో ఉంది. ఇదే సమయంలో రేవంత్ ప్రభుత్వం పైన ప్రజల్లో వ్యతిరేకత ఉందని ప్రతిపక్ష నేత లు వాదిస్తున్నారు. దీంతో, ప్రజల్లో తన బలం నిరూపించుకునేందుకు రేవంత్ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దం అవుతున్నారు. అటు మాజీ సీఎం కేసీఆర్ తాజా పరిణామాలతో అలర్ట్ అయ్యారు.

#### - సమరానికి సిద్ధం

తెలంగాణలో స్థానిక సంస్థల పోరుకు రంగం సిద్దం అవుతోంది. షెడ్యూల్ విడుదల దిశగా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 10న బీసీ రిజర్వేషన్ల పై డెడికేటెడ్ కమీషన్

2లో..

## దరఖాస్తులు పేరిట దగా

### - ప్రజలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఐదు హామీల పేరిట గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. దరఖాస్తుల పేరిట ఇంకెన్నాళ్లు నాటకాలు ఆడతారంటూ ఆయన సీఎం రేవంత్‌రెడ్డిపై ఫైర్‌అయ్యారు.

2లో..

## ఢిల్లీ సెక్రటేరియట్‌ను సీజ్ చేసిన అధికారులు

### - కేజ్రీవాల్ అవినీతిపై సిట్ వేస్తామన్న బీజేపీ





**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ ఎన్నికల ఫలితాలు రాగానే లెఫ్టినెంట్ గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ నుంచి ఒక్క ఫైల్ కూడాబయటకు వెళ్లకుండా చూడాలన్నారు. ఈ మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలతో జీఏడీ సెక్రటరీ ఉత్తర్వులు ఇచ్చారు. సెక్రటేరియట్ ను సీజ్ చేశారు. పలు రాష్ట్రాల్లో అధికారం చేతులు మారినపుడు ఫైళ్లు చోరీకి గురవుతూ ఉంటాయి. ఢిల్లీలో అలా జరగకూడదని బీజేపీ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని చెబుతున్నారు. కేజ్రీవాల్ సీఎంగా ఉన్నపదేళ్ల కాలంలో భారీగా అవినీతికి పాల్పడ్డారని బీజేపీ విమర్శిస్తోంది. ఎన్నికల

2లో..

## ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకున్నారు

### - కష్టాల నుంచి బయటపడ్డారన్న సీఎం చంద్రబాబు

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు స్పందన
- ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలు పట్టించుకోలేదని వెల్లడి
- ఓటేసిన పాపానికి ప్రజలను కాటేశారని విమర్శలు




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించిన నేపథ్యంలో చంద్రబాబు విలేకర్ల

2లో..

## మోదీపై ప్రజలకు విశ్వాసం మరోసారి రుజువైంది

### - ఢిల్లీ ఫలితాలపై పవన్ కళ్యాణ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ విజయంతో ప్రధాని నరేంద్ర మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైందని అన్నారు. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోదీ పాలన

2లో..

## తెలంగాణ నలుమూలలో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర వ్యతిరేకత

### - సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలతో కేటీఆర్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. శనివారం రోజున హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో సిర్పూర్ కాగజ్ నగర్ బీఆర్ఎస్ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్ సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకోవటంతో పాటు అక్కడి కార్యకర్తలు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీద

2లో..

## కొత్త ఫ్లైఓవర్లపై రేవంత్‌రెడ్డి సమీక్ష

### - 30 రోజుల్లో నిర్మాణానికి ఆదేశం

- పలు ప్రాజెక్టులపై పురపాలక శాఖ, జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష
- మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి డీపీఆర్ తయారు చేయాలన్న సీఎం
- రహదారుల విస్తరణపై పలు సూచనలు

2లో..



## అవినీతి, అక్రమాల ఆప్‌ను ఢిల్లీ ప్రజలు ఊడ్చిపారేశారు

### - కిషన్ రెడ్డి, బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీకి గెలుపుపై

2లో..

## కాస్త వీటి సంగతి చూడండి

### - నిర్మల సీతారామన్ తో భట్టి విక్రమార్క భేటీ

2లో..



## ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూస్తారు

### - విజయోత్సవ సభలో ప్రధాని

2లో..



## ఇంకా మీలో మీరే కొట్టుకోండి

### - ఢిల్లీ ఫలితాలపై ఒమర్ అబ్దుల్లా

2లో..



## తెలంగాణలో అధికారంలోకి వస్తామని బీజేపీ కలలు కంటుంది

2లో..



# రేవంత్ మరో సాహసం

( నివేదిక ఇవ్వనుంది. ఆ వెంటనే బీసీ, ఇతర రిజర్వేషన్ల ఖరారు చేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేలా కసరత్తు జరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగం గా ఒకే విడతలో మండల, జిల్లా పరిషత్ పోలింగ్ నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. రెండు విడతల్లో పంచాయితీ ఎన్నికలు నిర్వహించనున్నారు. పరీక్షలు పరిగణలోకి తీసుకొని మార్చి 17, 18 లోగా ఎన్నికల పూర్తి చేసేలా షెడ్యూల్ ఉంటుందని భావిస్తున్నారు.

### కసరత్తు

రాష్ట్రంలో కొనసాగుతున్న భిన్నమైన రాజకీయ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ స్థానిక ఎన్నికల నిర్ణయం సాహసంగా కనిపిస్తోంది. ఈ నెల 24, మార్చి 3, 10వ తేదీల్లో ఎన్నికల తేదీలుగా ప్రచారం సాగుతోంది. ఎన్నిక నిమిత్తం సిబ్బంది శిక్షణపై ఈసీ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 15లోగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ నెల 10, 12, 15న పీవో, ఏపీవోలకు శిక్షణ ఇవ్వనుండగా, 10వ తేదీలోగా సిబ్బందిని నియమించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. 570 జెడ్పీటీసీ, 5817 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటర్ల జాబితా వెల్లడికి ఆదేశాలు జారీ అయ్యాయి. గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ఇప్పటికే సిద్ధం చేశారు. పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను 15న విడుదల కానుంది.

### ప్రతిష్ఠాత్మకం

రాజకీయంగా ప్రస్తుత పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనలో స్థానిక సంస్థల ఎన్నికల అంశం పైన హైకమాండ్ తో చర్చించారు. కుల గణనతో పాటుగా హామీల అమలు కలిసి వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో అటు ప్రతిపక్షాలు మాత్రం కాంగ్రెస్ పైన ప్రజల్లో వ్యతిరేకత ఉందని వాదిస్తున్నాయి. ఈ సమయంలో రేవంత్ ఎన్నికలకు సిద్ధం అవ్వటంతో అటు బీఆర్ఎస్ అప్రమత్తం అయింది. రేవంత్ తో పాటుగా బీఆర్ఎస్, బీజేపీకి ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. దీంతో రానున్న రోజుల్లో స్థానిక సమరం తెలంగాణలో రాజకీయంగా మరింత ఉత్కంఠగా మారుతోంది.

# దరఖాస్తులు పేరిట దగా

### హరీష్ విమర్శలు

రేషన్‌కార్డులకు మరోసారి ప్రభుత్వం మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు ఆహ్వానించడంపై మాజీమంత్రి హరీష్‌రావు ఫైర్ అయ్యారు. దరఖాస్తులతో కాంగ్రెస్ దగా చేస్తోందంటూ మండిపడ్డారు. ఇంకెన్నిసార్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తారంటూ ఆయన నిలదీశారు. ప్రజాపాలన పేరిట ఒకసారి దరఖాస్తులు తీసుకున్నారని కులగణన పేరిట మరోసారి వివరాలు సేకరించారని ఆ తర్వాత గ్రామసభలు పెట్టి మరోసారి ప్రజలను మభ్యపెట్టారని ఇప్పుడు మళ్లీ మీ - సేవా కేంద్రాల్లో ధరఖాస్తులు తీసుకుంటామంటున్నారని హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన వారు ఒకసారి ధరఖాస్తు చేసుకుంటే సరిపోదా అని ఆయన ప్రశ్నించారు. ఇన్నిసార్లు ఇవ్వని రేషన్‌కార్డులు ఇప్పుడు మీసేవా కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకుంటే ఇస్తారా అని ప్రశ్నించారు. అప్పుడు లేని అర్హతలు ఇప్పుడు ఎక్కడ నుంచి వస్తాయని హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాల పేరిట ఇన్నాళ్లు మీరు చేసిన హడావుడి మొత్తం స్థానిక సంస్థల ఎన్నికల కోసమేనన్న సంగతి ప్రజలకు తెలిసిపోయిందన్నారు.

### గ్రామసభలకు విలువ లేదా

అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు హామీలు అమలు చేస్తున్నామంటూ హడావుడి చేసిన ప్రజాపాలన పేరిట దరఖాస్తులు తీసుకున్నారని ఆ తర్వాత వాటిపై గ్రామసభలు సైతం నిర్వహించారని ఇప్పుడు మళ్లీ దరఖాస్తులు ఆహ్వానించడం అంటే నాటి ప్రజాపాలన దరఖాస్తులకు, గ్రామ సభల్లో ఇచ్చిన దరఖాస్తులకు విలువ లేనట్లేనా అని హరీష్‌రావు ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ఎలాంటి దరఖాస్తు,దస్త్రం లేకుండానే తెలంగాణలో పథకాలు అమలు చేశామంటూ ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో మాత్రం దరఖాస్తుల పేరిట ప్రజలను మభ్యపెట్టడం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.ప్రభుత్వానికి నిజంగా సాయం చేసే ఉద్దేశమే ఉంటే ఇన్నిసార్లు దరఖాస్తులు కోరి గందరగోళం సృష్టించేది కాదన్నారు. పేదలకు రేషన్‌కార్డులు, సంక్షేమ పథకాలు అందించాలన్నఆలోచన కన్నా కోతలు పెట్టాలన్న ఆలోచన ఎక్కువగా ఉందని హరీష్‌రావు విమర్శించారు.దరఖాస్తుల పేరిట ఇప్పటికే 14 నెలల కాలం వెళ్లదీశారని ఇంతకు మించి కాంగ్రెస్ సాధించింది ఏమీ లేదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు,సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు చెప్పినట్లుగా రేషన్‌కార్డులు, ఇళ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేసి తీరారని హరీష్‌రావు డిమాండ్ చేశారు. నిరుపేదలు ఇన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలంటే ఎలలా చేకుంటారని ఆయన ప్రశ్నించారు. నిరక్ష్యరాస్తులు ఎన్నిసార్లు ఇతరులను బ్రతిమాలుకుని దరఖాస్తులు చేసుకోవాలని నిలదీశారు.ఇది హామీలు అమలు పేరిట ఎన్నికల ముందు కాంగ్రెస్ వాగ్దానం చేసి గద్దెనెక్కింది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు సహా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేశారు. ఆ తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ పథకాలను అమలు చేయగా రైతులకు ఎంతో కీలకమైన రూ.2 లక్షల వరకు ఉన్న రుణమాఫీని రద్దు చేశారు. గతంతో కొనుకగా రైతులఖాతాల్లో భరోసా నిధులను జమ చేశారు. దాదాపు దశాబ్ద కాలం తర్వాత కొత్త రేషన్‌కార్డులను జారీ చేశారు.గ్రామసభలు పెట్టి మరీ అర్హుల జాబితా ప్రకటించారు.అయితే చాలామందికి అర్హతలు ఉండికూడా రేషన్‌కార్డులు అందకపోవడంతో ఈసారి మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరణకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.ఇప్పటికీ అర్హతలు ఉండి రేషన్ కార్డు రాని వాళ్లు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరింది.

# ఢిల్లీ సెక్రటేరియట్‌ను సీజ్ చేసిన అధికారులు

సమయంలో ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే కేజ్రీవాల్ ప్రభుత్వం అవినీతిపై విచారణ జరిపిస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతుండగానే ఆప్ ప్రభుత్వం ఓడిపోతుందని క్లారిటీ రాగానే ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా సెక్రటేరియట్ సీజ్ ఆదేశాలు ఇచ్చారు. సెక్రటేరియట్‌లోని ఫైల్స్, రికార్డ్స్ జాగ్రత్త చేయాలని ఒక్కటి కూడా మిస్ కాకూడదన్నారు. ఒక్క ఫైల్ కూడా బయటకు వెళ్లడానికి వీలు లేదన్నారు. భద్రతా కారణాలు, రికార్డ్స్ రక్షణ కోసం ఢిల్లీ సచివాలయ కాంప్లెక్స్ నుంచి జీఏడీ అనుమతి లేకుండా ఒక్క ఫైల్ గానీ, డాక్యుమెంట్ గానీ, కంప్యూటర్ హార్డ్‌వేర్ సహా ఏది బయటికి వెళ్లకూడదని జీఏడీ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు.

సెక్రటేరియట్‌ను మూసివేసి అక్కడ భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఢిల్లీ సెక్రటేరియట్‌లోని పలు డిపార్ట్‌మెంట్ల పరిధిలోని రికార్డులు, ఫైల్స్, డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ ఫైల్‌లను భద్రపరుచుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఇంఛార్జ్‌లకు సూచనలు చేసింది. సచివాలయ కార్యాలయాలకే కాకుండా మంత్రుల మండలి క్యాంప్ కార్యాలయాలకు ఈ రూల్స్ వర్తిస్తాయి. సీఎం ఆతిశీ చాంబర్ ను కూడా సీజ్ చేయనున్నారు. ఏళ్ల తరబడి ఢిల్లీలో విజయం కోసం చూస్తున్న బీజేపీ చివరికి అనుకున్నది సాధించింది. 1993లో ఒక సారి మినహా బీజేపీ దేశరాజధానిలో ఎప్పుడూ వెనకంజలోనే ఉంది. అప్పట్లో 49 స్థానాలు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ కేవలం 14 సీట్లకు పరిమితమైంది. కానీ 1998 తరువాత మాత్రం బీజేపీ ట్రాక్ రికార్డు చెదిరిపోయింది. 1998 నాటి ఎన్నికల్లో బీజేపీ 15 సీట్లకు పరిమితం కాగా కాంగ్రెస్ మాత్రం 52 సీట్లల్లో జయకేతనం ఎగురవేసింది. 2003 ఎన్నికల్లో బీజేపీ కొద్దిగా పుంజుకుని 20 సీట్లు దక్కించుకుంది. ఆ తరువాత జరిగిన సాధారణ ఎన్నికల్లో బీజేపీ సీట్ల సంఖ్య 23కు చేరింది. ఆప్ ఆవిర్భవించిన తర్వాత ఆ పార్టీదే విజయం అయింది.

# మోదీపై ప్రజలకు విశ్వాసం మరోసారి రుజువైంది

కొనసాగిస్తున్నారని కొనియాడారు. మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకమని జనసేనాని పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయని తెలిపారు. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని ఢిల్లీ ప్రజలు విశ్వసించారని పవన్ పేర్కొన్నారు. హోంమంత్రి అమిత్ షా రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలు ఇవ్వనున్నాయి. ఢిల్లీ అభివృద్ధి, దేశ రాజధాని శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలకు ప్రజల మెప్పు ఉందని, నేటి విజయానికి అదే కారణమని పవన్ చెప్పారు. మోదీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అఖండ ఘన విజయం అని పేర్కొన్నారు. ఈ గెలుపులో భాగస్వామ్యులైన వారందరికీ జనసేనాని అభినందనలు తెలియజేశారు.

# ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకున్నారు

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పీపుల్స్ ఫస్ట్ విధానమే బీజేపీకి ఘన విజయాన్ని తెచ్చిపెట్టిందన్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ గురించి, బీఆర్ఎస్ గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్ పేరు ప్రస్తావించకుండానే చంద్రబాబు పరోక్ష వ్యాఖ్యలు చేశారు. స్కిల్ స్కామ్ కేసులో తనను అరెస్ట్ చేసినప్పుడు దేశదేశాల్లో ఆందోళనలు జరిగాయని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. సుమారు 60 దేశాల్లో తనకు మద్దతుగా ఆందోళనలు జరిగాయని పొరుగున ఉన్న తెలంగాణలో, హైదరాబాద్‌లోనూ ఆందోళనలు జరిగాయని గుర్తు చేశారు. అయితే తనకు మద్దతుగా జరుగుతున్న ఆందోళనలు అణచాలని చూసి కొంతమంది చేతులు కాల్చుకున్నారంటూ చంద్రబాబు పరోక్షంగా అప్పటి బీఆర్ఎస్, కేసీఆర్ ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేశారు. "నన్ను అరెస్టు చేసినప్పుడు అది తప్పంటూ 60 దేశాల్లో ఆందోళనలు చేశారు. రాష్ట్రంలో నిరసనలు చేశారు. హైదరాబాద్‌లోనూ జరిగాయి. అదెప్పటికీ మర్చిపోలేను. హైదరాబాద్‌లో ఎవరైతే ఆందోళనలను అణిచివేయాలని చూశారో, చేతులు కాల్చుకున్నారు. రైట్‌ను రైట్‌గా ప్రజలు ఆమోదిస్తారు. అదే ఢిల్లీలో అయితే తిరస్కరించారు. అదే వ్యత్యాసం. సీనియర్ రాజకీయనేతగా ప్రజలకు నాదొకటే విజ్ఞప్తి. సరైన సమయంలో, సరైన నేతలను ఎన్నుకోండి." అంటూ చంద్రబాబు సూచించారు. తానెప్పుడు సిద్ధాంతాల ఆధారంగానే రాజకీయాలు చేశానే తప్ప.. వ్యక్తిగతంగా ఎప్పుడూ రాజకీయాలు చేయలేదని చంద్రబాబు చెప్పారు. కానీ ప్రస్తుతం ఏపీలోని ఇలాంటి అహంకారులతో రాజకీయాలు చేయాల్సి వస్తున్నందుకు బాధగా ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో స్థానాన్ని బట్టే హోదా ఇస్తారన్న చంద్రబాబు నాకు కావాల్సిన స్థానం ఇవ్వాలి, ప్రధానితో సమానంగా హోదా ఇవ్వాలంటే, ఎవరు ఇస్తారు.? ఎందుకు ఇస్తారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు అర్థం కాకపోతే, వితండవాదం చేసుకుంటూ, నాకు కావాల్సింది ఇవ్వాల్సిందే అంటూ తిరుగుతారంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీరును విమర్శించారు.

మరోవైపు ఆమ్ ఆద్మీ పాలనలో ఢిల్లీలో ఎటుచూసినా చెత్త పేరుకుపోయిందన్న చంద్రబాబు నాయుడు అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారిందని అన్నారు. ఏపీలో జరిగిన మద్యం కుంభకోణంతో పోలిస్తే ఢిల్లీ మద్యం స్కాం చాలా చిన్నదని చంద్రబాబు అన్నారు. ఏపీలో వైఎస్ జగన్ రుషికొండ ప్యాలెస్ కడితే, ఢిల్లీలో కేజ్రీవాల్ శీష్ మహల్ కట్టారని విమర్శించారు. ఏపీలో బటన్ నొక్కే వ్యక్తికి జనం విశ్రాంతి ఇచ్చినట్లే ఢిల్లీలోనూ ప్రజలు తిరస్కరించారని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకంటూ ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మీద నమ్మకంతోనే ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని అన్నారు.

## తెలంగాణ నలుమూలలో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర వ్యతిరేకత

ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షంలో ఉన్న పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నిజమైన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. తెలంగాణ సమాజం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి, భవిష్యత్ తెలంగాణ గురించి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచనలు, తన ఆలోచనలు దాదాపు ఒకేలా ఉంటాయని పేర్కొన్నారు కేటీఆర్. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, ఆఫర్ చేసిన్న పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరినట్టు కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మినట్టుగా కేటీఆర్ వివరించారు.మరోవైపు సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా ప్రత్యేక అనుబంధం ఉన్నదని కేటీఆర్ చెప్పుకొచ్చారు. 2006 నుంచి 2009 వరకు సిర్పూర్ కాగజ్ నగర్‌లో పార్టీ బలోపేతం కోసం పని చేసినట్టుగా గుర్తుచేసుకున్నారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్‌కు పది సీట్లు మాత్రమే వచ్చినా అందులో సిర్పూర్ కాగజ్ నగర్‌లో కూడా గులాబీ జెండా ఎగిరిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారంటూ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాగజ్ నగర్‌పై ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేసినట్టుగా కేటీఆర్ చెప్పుకొచ్చారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబయి, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి చాలా కంపెనీలను కలిసి మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించినట్టుగా కేటీఆర్ తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్‌లో కమిట్‌మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారని.. కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలని కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు.

# కొత్త ఫ్లైఓవర్లపై రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త ప్రణాళికలను అమలు చేయడానికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు నూతన ఫ్లైఓవర్లు, బ్రిడ్జిల నిర్మాణంపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో, నగరంలోని ప్రధాన ప్రాజెక్టుల పురోగతిని సమీక్షిస్తూ మీరాలం చెరువుపై ప్రతిష్టాత్మక బ్రిడ్జి నిర్మాణం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం అధికారుల నుంచి మూడు ప్రతిపాదనలు అందగా వాటిని లోతుగా పరిశీలించారు సీఎం. అవసరమైన మార్పులు, చేర్పులు సూచించి రెండు రోజుల్లో పూర్తి సమాచారం సమర్పించాల్సిందిగా ఆదేశించారు. బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి 90 రోజుల్లోగా డీపీఆర్ (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) సిద్ధం చేయాలని నిర్మాణాన్ని 30 నెలల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరాన్ని మరింత అందంగా ఆధునీకరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మీరాలం బ్రిడ్జిని ఒక ముఖ్యమైన చిహ్నంగా మార్చాలని సీఎం అన్నారు. ఈ బ్రిడ్జి ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా నగర అందానికి కూడా మరింత ఊతం లభిస్తుందని భావిస్తున్నారు. అంతేకాకుండా ఇది పర్యాటక ఆకర్షణగా కూడా మారేలా పథకాలు రూపొందించాలని అధికారులకు సూచించారు.మరోవైపు హైదరాబాద్‌లో రహదారుల విస్తరణపై కూడా సీఎం పలు కీలక సూచనలు చేశారు. మెట్రో ప్రాజెక్టులు, రింగ్ రోడ్లు, ఫ్లైఓవర్ల నిర్మాణంపై సమగ్ర ప్రణాళిక అవసరమని ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా సముద్ర మట్టానికి ఎత్తైన ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగర అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, నగరవాసులకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు సహాయపడతాయని విశ్లేషకులు

# కాస్త వీటి సంగతి చూడండి

– నిర్మల సీతారామన్ తో భట్టి విక్రమార్క భేటీ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఢిల్లీలోని ఆమె నివాసంలో శనివారం తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలిశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి వివిధ అంశాల్లో రావాల్సిన ఆర్థిక వనరులు, నిధులకు సంబంధించిన విజ్ఞప్తులను అందజేశారు. గతంలో ఈ అంశాలకు సంబంధించి రాసిన లేఖలను కూడా అందజేశారు. వివిధ కార్పొరేషన్‌లు/ఎస్పివిల ఋణ పునర్వ్యవస్థీకరణ – ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 4,08,48,54,461 తిరిగి చెల్లింపును వేగవంతం చేయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద, విభాగం 94(2) ప్రకారం, తెలంగాణకు రావలసిన వెనుకబాటుగా ఉన్న జిల్లాల కోసం ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం ప్రభుత్వ పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటు సరిచేయాలని విజ్ఞప్తి చేశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని విభాగం 56(2) ప్రకారం రూ. 208.24 కోట్లు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు అందుకోవలసిన మొత్తానికి సంబంధించిన అంశంపై కేంద్రమంత్రితో చర్చించారు.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కేంద్రమంత్రిని డిప్యూటీ సీఎం కోరారు. డిప్యూటీ సీఎంతోపాటు ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు.

### తెలంగాణలో అధికారంలోకి

# వస్తామని బీజేపీ కలలు కంటుంది

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అధికారంలోకి వస్తామని భారతీయ జనతా పార్టీ నేతలు కలలు కంటున్నారని, కానీ అవి పగటి కలలేనని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పలువురు తెలంగాణ బీజేపీ నేతలు స్పందిస్తూ, తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. వారి వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఢిల్లీ ఎన్నికలు, తెలంగాణ ఎన్నికలకు చాలా తేడా ఉంటుందని ఆయన అన్నారు. ఢిల్లీలో ఎన్నికల ఫలితాలను చూసి బీజేపీ నాయకులు ఆనందిస్తున్నారని, కానీ మన రాష్ట్రంలో ఎప్పటికీ గెలవలేరన్నారు. ఢిల్లీ ఎన్నికలను పోల్చుతూ ఇక్కడి బీజేపీ నేతలు ఆనందపడటం విడ్డూరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. అరవింద్ కేజ్రీవాల్ స్వయంకృతాపరాధమే ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి కారణమన్నారు.

## అవినీతి, అక్రమాల ఆప్‌ను ఢిల్లీ ప్రజలు ఊడ్చిపారేశారు

కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని తాము ముందే ఊహించామన్నారు. ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీని చీపురుతో ఊడ్చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీలో ఆప్ నేతలు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా, తప్పుడు వాగ్దానాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ఢిల్లీ ప్రజలు ఆప్‌ను వద్దనుకున్నారు. అవినీతి, అక్రమాలతో జైలుకు వెళ్లిన వ్యక్తిని ఢిల్లీ తిరస్కరించింది. మేధావి వర్గం అంతా బీజేపీకి ఓటు వేశారు. రాష్ట్రపతిని, ప్రధానిలను ఎదిరించి వారికిష్టం వచ్చినట్లు ఢిల్లీలో కేజ్రీవాల్ పాలించింది. ప్రజాస్వామ్య పరిపాలన రావాలని ఆశించి, హస్తిన ప్రజలు ఢిల్లీలో ఆప్ ను చీపురుతో ఊడ్చేశారు. బీజేపీకి అధికారంతో ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుంది. చేసే తప్పులను వ్యతిరేకిస్తే తమ పార్టీ ఎమ్మెల్సీలపై వేటు వేస్తున్నారు. దీనిపై మేం ప్రశ్నించాం. త్వరలో తెలంగాణలో 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుంది. భవిష్యత్తులో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని' కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారంలో వస్తోందంటూ సంతోషం వ్యక్తం చేశారు. అక్కడ డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతుందన్నారు. ఢిల్లీ ఓటర్లకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అద్భుతమైన విజయాన్ని ఢిల్లీ ప్రజలు ఇచ్చారన్నారు. దక్షిణ భారతదేశంలో బీజేపీకి మంచి వాతావరణం ఉందన్నారు. కర్ణాటక, తెలంగాణలోనూ తమ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. బీసీలకు కాంగ్రెస్ సర్కారు తీవ్ర అన్యాయం చేస్తోందని అన్నారు. బీసీల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.

## ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూస్తారు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) గతంలో ఎన్నడూ లేనంతగా హోరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు.బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు. "ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవినీతి కేసులో జైలుకు వెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎన్నో సంవత్సరాల పాటు పోరాడారు. ఇవాళ ఆ అవినీతి పార్టీ ఓటమిపై అన్నా హజారే కూడా సంతోషిస్తున్నారు. అభివృద్ధి వైపే ఉంటామని ఢిల్లీ ప్రజలు ఓటుతో ఘనమైన తీర్పు ఇచ్చారు. యమునా నది మనందరికీ పూజ్యనీయమైన నది. కానీ, ఆ నది పరిశుభ్రతను నిర్లక్ష్యం చేశారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న యమునా నదిని మేం ప్రక్షాళన చేస్తాం. యమునా నది పవిత్రతను కాపాడతాం. ఇది మోదీ గ్యారెంటీ" అంటూ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ పార్టీపైనా స్పందించారు. ఢిల్లీలో వరుసగా 6 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. సున్నా సీట్లతో రెండు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్ కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్ తో పోల్చారు. కాంగ్రెస్ నేతలు అర్బన్ నక్సల్స్ భాష మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల్లో వివిధ వర్గాల ప్రజలను రెచ్చగొట్టడమే కాంగ్రెస్ పని అని మండిపడ్డారు.

# ఇంకా మీలో మీరే కొట్టుకోండి

శ్రీనగర్ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు వేర్వేరుగా పోటీ చేసి ఓటమిని చవి చూశాయి. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా విమర్శలు గుప్పించారు. "ఇంకొంచెం పోరాడండి.. మీ మనసుకు నచ్చినంత వరకు పోరాడండి.. ఒకరినొకరు అంతం చేసుకోండి."అంటూ ఒమర్ అబ్దుల్లా ఘాటుగా మెసేజ్ పెట్టారు. ఢిల్లీ ఎన్నికల సమయంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆప్ ల మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేశాయి. ప్రచార సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆమ్ ఆద్మీ పార్టీపై పలు ఆరోపణలు చేశారు. ఎన్నికల ప్రచారంలోనూ తీవ్ర విమర్శలు గుప్పించుకోవడానికి ఇరు పార్టీలకు చెందిన నేతలు వెనుకాడలేదు. ఈ నేపథ్యంలో ఆగ్రహానికి గురైన ఒమర్ అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు గాను బీజేపీ 48 స్థానాలను గెలుచుకోగా, ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాలకు పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి ఒక్క సీటునూ గెలుచుకోలేకపోయింది.

### ఊరినే తాకట్టు పెట్టిన వ్యక్తుల కు

# రిమాండ్ విధించిన కోర్టు

**ఒంగోలు** – పుల్లల చెరువు గ్రామాన్నే తన పేరుతో ఆన్లైన్ చేయించుకొని బ్యాంకులో తాకట్టు పెట్టి రుణం పొందిన ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదైంది. పుల్లలచెరువు మండలం సిద్దెనపాలెం గ్రామ నంబర్ 296లో 8 ఎకరాలు వున్నాయి. గ్రామానికీ చెందిన ఇద్దరు వ్యక్తులు గడ్డం సుబ్బయ్య, రామకోటయ్య వాటిని రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లతో ఆన్లైన్ చేసుకొని బ్యాంకు లోను తీసుకున్నారు. విషయం తెలిసి గ్రామస్థులు ఫిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదు చేసారు. నిందితులకు కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది.

# బొక్కాబోర్లాపడ్డ కాంగ్రెస్

**న్యూఢిల్లీ,** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టమైన ఆధిక్యంతో బీజేపీ విజయం వైపు పయనిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ ఓటమి అంచుల్లో ఉండడం గమనార్హం. న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న కేజ్రీవాల్పై బీజేపీ నేత పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఆధిక్యం కనబరుస్తున్నారు. ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. పర్వేశ్ వర్మ విజయం సాధించారని కౌంటింగ్ కేంద్రాల వద్ద ఉన్న విలేకరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అసలు ఎవరీ పర్వేశ్ వర్మ అనే చర్చ మొదలైంది.ఢిల్లీ మాజీ సీఎం, బీజేపీ లీడర్ సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే పర్వేశ్ వర్మ. 1977లో జన్మించిన ఆయన ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో స్కూలింగ్, ఇంటర్ చదివారు. బీఏ తర్వాత బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ చేశారు. జాట్ వంశానికి చెందిన పర్వేశ్ 2013లో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. అదే ఏడాది జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి మెహ్‌రౌలి నియోజకవర్గంలో పోటీ చేసి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2014 ఎన్నికల్లో పశ్చిమ ఢిల్లీ నియోజకవర్గం నుంచి 2.80 లక్షల ఓట్ల మెజార్టీ సాధించి పార్లమెంట్కి ఎంట్రీ ఇచ్చారు. ఇక 2019 ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ఏకంగా 5.78 లక్షల ఓట్ల తేడాతో గెలుపొందారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా మాజీ సీఎం కేజ్రీవాల్ను ఓడించడంతో ఆయన పేరు మారుమోగుతోంది. ఎన్నికల్లో పర్వేశ్ వర్మ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకెళ్లారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కూడా అందించడం లేదని, సమస్యలు పరిష్కరించడంలేదని ఆమ్ ఆద్మీ ప్రభుత్వ అడ్మినిస్ట్రేషన్పై నిప్పులు చెరిగారు. 'కేజ్రీవాల్ను తొలగించండి.. దేశాన్ని కాపాడండి' అనే ఓ స్ట్రాంగ్ స్లోగన్తో ఓటర్ల దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్నచర్యలు పూర్తిగా విఫలమయ్యాయని, రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని, యమునా నదిని శుద్ధి చేసే పనిలోనూ చేతులెత్తేసిందని విమర్శనాస్త్రాలు గుప్పించారు. ఆయన లేవనెత్తిన ఈ అంశాలు ఓటర్ల దృష్టికి ఆకర్షించాయి. పర్వేశ్ వర్మ మామ కూడా రాజకీయాల్లోనే ఉన్నారు. ఆయన మామ ఆజాద్ సింగ్ నార్త్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్గా పనిచేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ కూడా న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో కేజ్రీవాల్ ఓటు బ్యాంకు చీలినట్లు తెలుస్తోంది. ఇక ఆప్ ప్రధాన మనీశ్ సిసోడియా బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో ఓటమి చవిచూశారు. మరికొందరు ముఖ్య నేతలు సైతం ఓటమి అంచుల్లో ఉన్నారు. సీఎం ఆతిషీ ఆధిక్యం ఒక్కటే ఆ పార్టీకి ఊరటనిచ్చే అంశం. కాల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆతిషీపై బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై ఆధిక్య కనబరుస్తున్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా చతికిలబడిపోయింది. ఒక్క స్థానంలో కూడా ప్రభావం చూపించలేకపోయింది. ఢిల్లీ ఎన్నికల్లో వరసగా మూడోసారి ఘోర పరాభవం చవిచూసి చెత్త రికార్డును మూటగట్టుకుంది. ఇతర పార్టీలు, ఇండిపెండెంట్లు కూడా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు.

# సంపాదకీయం

## ప్రపంచాన్ని కుదిపేస్తున్న డీప్ సీక్


డీప్ సీక్ మార్కెట్ లోకి రావడంతోనే సంచలనం రేపింది. వస్తూనే అమెరికా స్టాక్ మార్కెట్ ను గడగడలాడించింది. దీంతో యూఎస్ టెక్ స్టాక్ లను భారీగా అమ్ముకోవాల్సి వచ్చింది. డీప్ సీక్ దెబ్బకు ఎన్విడియా, ఒరాకిల్ తో సహా అనేక మంది బిలియనీర్లు భారీ నష్టాల భారిన పడ్డారు. ఒక రకంగా చెప్పాలంటే చైనా కు చెందిన డీప్ సీక్ ఏఐని చూసి అమెరికా కూడా భయపడింది. చైనాకు చెందిన లియాంగ్ వెన్ ఫెంగ్ అనే వ్యాపారవేత్త ఏఐ కంపెనీ డీప్ సీక్ ఏర్పాటు చేశారు. చైనా తక్కువ ఖర్చుతో డీప్ సీక్ ఏఐని తయారు చేసి ఉచితంగా అందించింది. దీంతో ప్రపంచంలోని టాప్ టెక్ కంపెనీల స్టాక్ పతనమయ్యాయి. ఇంతటి సంచలనం రేపిన డీప్ సీక్ ఏఐ వాడకాన్ని పలు దేశాలు నిషేధించాయి. చైనా తీసుకువచ్చిన డీప్ సీక్ ఏఐ ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పరిశ్రమను కుదిపేసింది. చాట్ జీటీపీకి ప్రధాన ప్రత్యామ్నాయంగా తెరపైకి వచ్చింది. కానీ కొద్ది రోజుల్లోనే ఈ చైనీస్ స్టార్టప్ అనేక నియంత్రణ సంస్థల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంది. మన దేశంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ తన ఉద్యోగులను డీప్ సీక్ వాడవద్దని హెచ్చరించింది. దీని వల్ల సమాచార గోప్యతకు ప్రమాదం ఏర్పడవచ్చని హెచ్చరించింది. ఈ టూల్ వినియోగించడం వల్ల డేటా లీక్ అవుతుందని భావిస్తోంది. మనతో మరికొన్ని దేశాలు కూడా డీప్ సీక్ ఏఐని నిషేధిస్తూ చర్యలు తీసుకున్నాయి. దానిపై పూర్తిస్థాయిలో లేదా ప్రభుత్వ వినియోగ నిషేధం ఉన్న దేశాలు వివరాలు ఇలా ఉన్నాయి.అమెరికాకు ధీటుగా చైనాను నిలిపేందుకే కొత్త చాట్ బాట్ రూపొందించినట్టు చెప్పాడు. డీప్ సీక్ ఉత్పాదక ఏఐ మోడల్ రిలీజ్ వల్ల అమెరికాలోని టెక్ స్టాక్ లలో భారీ అమ్మకాలు జరిగాయి. ప్రముఖ చిప్ కంపెనీ అయిన ఎన్విడియా దాదాపు 600 బిలియన్లు నష్టపోయింది. ఓరాకిల్ చైరమ్ లారీ ఎల్లిసన్ కు 27.6 డాలర్లు, ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ కు 20.8 బిలియన్ డాలర్ల నష్టం కలిగిందిఇప్పటికే చైనా ఏఐపై అనేక విమర్శలు వచ్చాయి. దాని వల్ల దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందంటూ పలు దేశాలు నిషేధం విధించాయి. ఇప్పడు మరో కొత్త విషయం ప్రపంచాన్ని షాక్ కు గురి చేస్తోంది. డీప్ సీక్ ఏఐని వాడుకుని హ్యాకర్లు అనేక దారుణాలకు పాల్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. తాజా చెక్ పాయింట్ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు. డీప్ సీక్ తన కొత్త ఆర్ఐ ఏఐ మోడల్ ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసింది. దీన్ని అనేక మంది యూజర్లు ఇన్ స్టాల్ చేసుకున్నారు. డీప్ సీక్ ఏఐ సేవలను ప్రశంసించారు. ఇదే సమయంలో హ్యాకర్ల కన్ను డీప్ సీక్ ఏఐపై పడింది. వారు దాని సేవలను పూర్తిగా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సమాచారం. ఎందుకంటే హ్యాకర్ కమ్యూనిటీ ప్రస్తుతం డీప్ సీక్, క్వెన్ ద్వారా హానికరమైన కంటెంట్ ను డెవలప్ చేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు.ఏఐ టెక్నాలజీ కారణంగా అన్ని రంగాలలో పనులు మరింత సులభమయ్యాయి. ఏ సమస్యకైనా చిటికెలో పరిష్కారం చూపుతున్నాయి. దీనితో అనేక కంపెనీలు ఏఐ సేవలపై ఆధారపడుతున్నాయి. మనుషులకంటే వేగంగా, తప్పులు లేకుండా సమస్యలను పరిష్కరించడం దీని ప్రత్యేకత. అయితే కొత్త ఏఐ మోడళ్లపై అప్రమత్తంగా ఉండాలని భద్రతా నిపుణులు చెబుతున్నారు. చెక్ పాయింట్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ విడుదల చేసే వార్షిక నివేదికను చెక్ పాయింట్ నివేదిక అంటారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అనేక విషయాలను దీనిలో ఉంటాయి. డీప్సీక్ ఏఐ మోడల్ని డీప్సీక్ ఆర్1 అని పిలుస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటిటేటివ్ ఫైనాన్స్లో స్పెషలైజేషన్ చేసిన ఇంజినీర్, ఎంటర్ప్రెన్యూర్ లియాంగ్ వెన్ఫెంగ్ 2023లో ఈ డీప్సీక్ని స్థాపించారు. డీప్సీక్ సృష్టించడానికి ముందు, ఆయన ఆర్థిక డేటాను విశ్లేషించడానికి ఏఐని ఉపయోగించే హెడ్జ్ ఫండ్కు నాయకత్వం వహించారు.ఇప్పుడు లియాంగ్ బృందంలో అగ్రశ్రేణి చైనా విశ్వవిద్యాలయాలకు చెందిన గ్రాడ్యుయేట్లు ఉన్నారు. ఈ కంపెనీ ఓపెన్సోర్స్ ఏఐ మోడల్స్ని డెవలప్ చేసింది.

వాటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న డెవలపర్స్కి ఇచ్చింది. వారు తమ టెక్నాలజీని మెరుగుపరుచుకునేందుకు డీప్సీక్ ఆర్ని వాడుకుంటున్నారు.డీప్సీక్ సంచలనంగా మారడంతో దానిని ఇప్పుడు ఓపెన్ఏఐకి చెందిన చాట్జీపీటీతో పాటు ఇతర ఏఐ మోడల్స్తో పోల్చుతున్నారు. ప్రాంప్ట్కి సమాధానం ఇచ్చే ముందు రీజనింగ్ కూడా ఇస్తుండటం.. ఇతర మోడల్స్కి డీప్సీక్ ఆర్1కి మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం. సక్సెస్ఫుల్ ఓపెన్ఏఐ టెక్నాలజీతో ఇది సమానంగా పనిచేస్తుందని సంస్థ చెబుతోంది.ఇక్కడ అసలు విషయం ఏంటంటే.. మోస్ట్ సక్సెస్ఫుల్ ఏఐ మోడల్స్ని రన్ చేసేందుకు సంస్థలు బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తుంటే, వాటిల్లో సగం కూడా ఖర్చు చేయకుండానే ఏఐ మోడల్స్ని తీసుకొచ్చింది డీప్సీక్.అంతేకాదు, ప్రత్యర్థి మోడల్స్తో పోల్చితే తన ఆర్ఐ.. మాథ్స్, జీకే, క్వశ్చన్ అండ్ ఆన్సర్ పర్ఫార్మెన్స్లో చాలా బెటర్ అని డీప్సిక్ చెబుతోంది.ప్రపంచ వ్యాప్తంగా సైబర్ దాడులలో 44 శాతం పెరుగుదల నమోదైందని తాజా నివేదికలో తెలిసింది.పంచంలోనే డీప్ సీక్ ఏఐని నిషేధించిన మొదటి దేశం ఇటలీ. గత నెలలోనే ఈ మేరకు చర్యలు తీసుకుంది. దేశంలోని యాప్ స్టోర్ల నుంచి యాప్ ను తొలగించింది. ఆ స్టార్టప్ యూజర్ డేటాను ఎలా నిర్వహిస్తారనే దానిపై ఇటలీ గోప్యతా వాచ్ డాగ్, ఇటాలియన్ డేటా ప్రొటెక్షన్ అథారిటీ (డీపీఏ) సమాచారం కోరిన తర్వాత ఈ నిషేధం అమల్లోకి వచ్చిందితైవాన్ తన ప్రైవేటు పౌరులను డీప్ సీక్ ఏఐ చాట్ బాట్ ను ఉపయోగించకుండా ఇంకా నిషేధం విధించలేదు. కానీ దాని నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయి. ఆ దేశ ప్రభుత్వ రంగ సంస్థల్లో మాత్రం చైనీస్ ఏఐపై నిషేధం ఉంది. తైవాన్, చైనా మధ్య చాలా కాలంగా వివాదం కొనసాగుతోంది.

తైవాన్ తమ భూభాగమని చైనా వాదిస్తోంది. డీప్ సీక్ ఏఐ వల్ల తమ రహస్య సమాచారానికి ప్రమాదం కలుగుతుందని తైవాన్ భావిస్తోంది.చైనా డీప్ సీక్ ఏఐపై ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా నిషేధం విధించింది. ప్రభుత్వ ఉద్యోగులు డీప్ సీక్ ఏఐ చాట్ బాట్ ను ఉపయోగించకూడదని ఆదేశాలు జారీ చేసింది. దాని వల్ల తమ దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందని భయపడుతోంది. అయితే వ్యక్తిగతంగా పౌరులకు మాత్రం నిషేధం లేదు. అయితే చైనా చాట్ బాట్ తో జాగ్రత్తగా ఉండాలని వారిని హెచ్చరించింది.

# దీన జన బాంధవుడు బాబా ఆమ్టే

### నేడు ఆయన వర్థంతి
### - దీన జన బాంధవుడు బాబా ఆమ్టే



అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ ఆమ్టే. ప్రముఖ సంఘసేవకుడిగా ప్రసిద్ధిగాంచిన బాబా ఆమ్టే ముఖ్యంగా కుష్టు రోగుల పాలిట దేవుడిగా మారినాడు. డిసెంబర్ 26, 1914లో మహారాష్ట్రలోని వార్ధా జిల్లా హింగన్‌ఘాట్‌లో ఒక ఉన్నత దేశస్థ బ్రాహ్మణ జాగిర్దార్ కుటుంబంలో జన్మించాడు. అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ అమ్టే కాగా చిన్నతనంలోనే అతన్ని బాబా అని పిలిచేవారు. బాబా అనేది ఎవరో ప్రధానం చేసిన బిరుదు కాదు అది తల్లిదండ్రులు పెట్టిన ముద్దుపేరు. న్యాయశాస్త్రంలో శిక్షణ పొందిన తరువాత వార్ధాలో న్యాయ అభ్యాసం ప్రారంభించాడు. అదే సమయంలో భారత జాతీయోద్యమ పోరాటం జరుగుతుండేది. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో అరెస్ట్ కాబడిన జాతీయ నేతల తరఫున కోర్టులలో వాదించేవాడు. క్రమక్రమంగా మహాత్మా గాంధీ వైపు ఆకర్షితుడైనాడు. గాంధీజీతో పాటు కొంత కాలం సేవాగ్రం ఆశ్రమంలో గడిపినాడు. ఆ తరువాత జీవితాంతం వరకు గాంధీజీ సిద్ధాంతాలకే కట్టుబడినాడు. వేషధారణలో కూడా గాంధీజీ వలె ఖద్దరు దుస్తులనే వాడేవాడు. గాంధీజీ వలె జీవితాంతం అణగారిన వర్గాల కృషికై పాటుపడ్డాడు.సమాజంలోని రుగ్మతలు, పేదల దీన స్థితికి చలించే ఆయన తన జీవితాన్ని కుష్టు రోగుల సేవలకు, వారి పునరావాసానికి కృషి చేశారు.

పర్యావర్ణ పరిరక్షణకూ, అడవులు పెంపకానికి ఆయన కృషి చేశారు. కుష్టురోగుల సేవలకై చంద్రాపూర్ జిల్లాలో ఆనంద్‌వన్ ఆశ్రమాన్ని స్థాపించి అతను కూడా వారితోపాటే అక్కడే జీవితాన్ని గడిపి 2008, ఫిబ్రవరి 9న తన ఆశ్రమంలోనే మృతి చెందిన మహనీయుడు. ఉన్నత కుటుంబంలో జన్మించి భోగభాగ్యాలను వదిలి అణగారిన వర్గాల మేలు కొరకై జీవితాంతం కృషిసల్పిన అతని కృషి మరవలేనిది. బాబా ఆమ్టే సేవలకు గుర్తింపుగా అనేక అంతర్జాతీయ, జాతీయ అవార్డులు వచ్చాయి. రామన్ మెగసేసే అవార్డు, జాతీయ పద్మ అవార్డులు ఆయనను వరించాయి.

# ముల్లు తీయండి ఫుల్లుగా తినండి







ఏటిలోన చేపలంట. ఎగిరెగిరి దూకెనంట. దూకి ఎక్కడ పడతాయ్? గిన్నెలో పడతాయ్! ఆ తర్వాత... కంచంలో పడతాయ్. చేపలు సులభ ఆహారం. శక్తినిచ్చే ఆహారం. బుద్ధి పెంచే ఆహారం. బెంగాలీలు కంగాళీ లేకుండా ఉంటారంటే చేపలు తినడం వల్లే అంటారు. మనకు బంగాళాఖాతం తీరమే ఉంది. నదులకు కొదవేముంది? నిండా చేపలు... కోరిన కూరలు. ఫిష్ మార్కెట్‌కు వెళ్లండి. ముక్కల్ని చక్కని కూరల్లా మలచండి. ముల్లు తీసి లాగించండి.

**గోదావరి చేపల పులుసు :** కావల్సినవి: కొరమీను చేప - కేజీ (మీడియమ్ సైజులో ముక్కలు చేయాలి)బీ చింతపండు - 150 గ్రా.లు (నీళ్లలో నానబెట్టి రసం తీయాలి)బీ టొమాటోలు - పావుకేజీ (ముక్కలుగా కట్ చేయాలి)బీ ఉల్లిపాయలు - పావుకేజీ (సన్నగా తరగాలి)బీ పచ్చిమిర్చి - 5 (నిలువుగా చీరాలి)బీ మెంతులు - 2 టీ స్పూన్లుబీ ఆవాలు - టీ స్పూన్‌బీ కారం- తగినంతబీ ఉప్పు - తగినంతబీ ధనియాల పొడి - 2 టీ స్పూన్లుబీ ఎండుకొబ్బరి - 2 టీ స్పూన్లుబీ కొత్తిమీర - కొద్దిగాబీ నూనె -తగినంత. తయారీ:✓వెడల్పాటి పాన్‌లో నూనె వేసి కాగాక మెంతులు, ఆవాలు వేయించి ఉల్లిపాయలు, టొమాటో ముక్కలు, పచ్చిమిర్చి చీలికలు వేసి కలపాలి. అల్లం-వెల్లుల్లి పేస్ట్ వేగాక సరిపడా కారం, చింతపులుసు, ఉప్పు కలిపి ఉడికించాలి✓రసం చిక్కబడ్డాక చేప ముక్కలు వేసి మూత పెట్టాలి✓5 నిమిషాల తర్వాత మూత తీసి కొత్తిమీర చల్లి దించాలి గరిటెతో కలిపితే ముక్కలు విరిగిపోతాయి కనుక జాగ్రత్తగా తీసుకోవాలి.

**చేపల వేపుడు :** కావల్సినవి: చేప ముక్కలు - 6బీ కారం - అర టీ స్పూన్‌బీ మొక్కజొన్న పిండి - టీ స్పూన్‌బీ ఉప్పు - తగినంతబీ నిమ్మరసం - అర టీ స్పూన్‌బీ గుడ్డు - 1బీ ఉల్లిపాయలు -1 (సన్నగా తరగాలి)బీ నూనె - తగినంతబీ ధనియాల పొడి - టీ స్పూన్‌బీ గరం మసాలా -అర టీ స్పూన్‌బీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ - టీ స్పూన్‌బీ జీలకర్ర - అర టీ స్పూన్‌బీ కొత్తి మీర - టీ స్పూన్. తయారీ:✓గిన్నెలో చేప ముక్కలు వేసి కారం, మొక్కజొన్నపిండి, ఉప్పు, నిమ్మరసం, గుడ్డు, ధనియాల పొడి, అర టీ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, గరం మసాలా, నిమ్మరసం వేసి కలిపి అరగంట పక్క నుంచాలి ?కడాయిలో నూనె వేసి కాగాక జీలకర్ర, ఉల్లిపాయలు వేయించాలి. అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు కరివేపాకు వేసి కలిపి తర్వాత చేప ముక్కలు వేసి వేయించాలి తర్వాత కొత్తి మీర చల్లి దించాలి.

**అమృత్‌సర్ మచ్చి :** కావల్సినవి: వంజరం చేప గుండ్రటి ముక్కలు - 600 గ్రా.లుబీ శనగపిండి - కప్పుబీ కారం - టేబుల్ స్పూన్‌బీ వాము (ఓమ) - టీ స్పూన్‌బీ అల్లం ముద్ద - 2 టేబుల్ స్పూన్లుబీ వెల్లుల్లి ముద్ద - 2 టేబుల్ స్పూన్లుబీ నిమ్మరం - టేబుల్ స్పూన్‌బీ నూనె - వేయించడానికి తగినంతబీ గుడ్డు - 1బీ చాట్ మసాలా - టీ స్పూన్ బీ నిమ్మ ముక్కలు (చక్రాల్లా కోసినవి) -2.

**తయారీ:** ✓బాగా కడిగిన చేప ముక్కలు ఒక గిన్నెలో వేసి, అందులో కారం, ఉప్పు, వాము, అల్లం, వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం, శనగపిండి వేసి కలిపి పక్కనుంచాలి. కడాయిలో నూనె పోసి కాగనివ్వాలి ✓మరొక గిన్నెలో గుడ్డు సొన వేసి, కలిపి, చేప ముక్కలను అందులో ముంచి కాగిన నూనెలో వేసి రెండువైపులా గోధుమరంగులోకి మారేంతవరకు వేయించుకోవాలి ✓పేపర్‌నాపికిన్ (అబ్‌సార్బెంట్ పేపర్) మీద వేయించుకున్న ముక్కలు వేయాలి. ఇలా చేస్తే అదనపు నూనె పేపర్ పీల్చుకుంటుంది. వడ్డించే ముందు వీటిని మరోసారి వేయించి, వెంటనే అందిస్తే చేప ముక్కలు కరకరలాడుతూ బాగుంటాయి ✓చేప ముక్కలను వేసే ప్లేట్ అడుగున అబ్‌సార్బెంట్ పేపర్ వేసి, ముక్కల పైన చాట్ మసాలా చల్లి, కట్ చేసుకున్న నిమ్మముక్కలతో అలంకరించాలి.

**చేప ఆవకాయ :** కావల్సినవి: ఆవకాయ - 100 గ్రా.లుబీ చేప ముక్కలు (ముల్లు తీసినవి) - 200 గ్రా.లుబీ నూనె -వేయించడానికి తగినంతబీ మైదా - కప్పుబీ మొక్కజొన్న పిండి - కప్పుబీ ఉప్పు - తగినంతబీ కారం - టీ స్పూన్‌బీ మిరియాల పొడి - టీ స్పూన్‌బీ కొత్తిమీర తరుగు - 2 టీ స్పూన్లుబీ పచ్చిమిర్చి - 4బీ అల్లం-వెల్లుల్లి ముద్ద- టీ స్పూన్‌బీ అల్లం-వెలుల్లి తరుగు- 2 టేబుల్ స్పూన్లుబీ గుడ్డు - 1బీ ఉల్లిపాయ - 1 (సన్నగా తరగాలి).తయారీ:✓ముందుగా చేపలను శుభ్రం చేసి, ఒక గిన్నెలో వేసి అందులో గుడ్డు సొన, ఉప్పు, మిరియాలపొడి, కారం, అల్లం-వెల్లుల్లి ముద్ద, మైదా, మొక్కజొన్న పిండి వేసి బాగా కలపాలి. ?కడాయిలో నూనె పోసి కాగాక ఈ చేప ముక్కలను పకోడీల మాదిరి వేయించి తీసి పక్కన పెట్టాలి✓తరువాత మరో కడాయిలో 2 టేబుల్ స్పూన్ల నూనె వేసి అల్లం-వెల్లుల్లి తరుగు, ఉల్లిపాయ తరుగు, పచ్చిమిర్చి, కరివేపాకు, ఆవకాయ వేసి కలపాలి దీంట్లో వేయించిన చేప ముక్కలను వేసి బాగా కలపాలి. తరువాత కొత్తిమీర తరుగు చల్లి సర్వ్ చేయాలి.

**ఫిష్ బిర్యానీ : కావల్సినవి:** చేపముక్కలు - అర కేజీబీ అల్లం వెల్లుల్లి పేస్ట్ - టీ స్పూన్‌బీ కారం - అర టీ స్పూన్‌బీ బిర్యానీ మసాలా/ గరం మసాలా - అర టీ స్పూన్‌బీ పసుపు -కొద్దిగబీ నిమ్మరసం - ఒకటిన్నర టేబుల్ స్పూన్‌బీ ఉప్పు - తగినంతబీ టొమాటొ -1బీ ఇతర పదార్థాలుబీ బిర్యానీ ఆకు -1 బీ బిర్యానీ పువ్వు- 2 బీ దాల్చిన చెక్క -చిన్న ముక్కబీ లవంగాలు - 6బీ పచ్చ యాలకులు - 3బీ సాజీరా - అర టీ స్పూన్.గ్రేవీ కోసం: నూనె - 3 టేబుల్ స్పూన్లుబీ ఉల్లిపాయల స్లైసులు - కప్పుబీ అల్లం- వెల్లుల్లి పేస్ట్ - ఒకటిన్నర కప్పుబీ గరం మసాలా పొడి - టీ స్పూన్‌బీ ధనియాల పొడి - అర టీ స్పూన్‌బీ కారం - అర టీ స్పూన్‌బీ పెరుగు - కప్పుబీ పుదీనా తరుగు - 2 టేబుల్ స్పూన్లుబీ కొత్తిమీర తరుగు- 2 టేబుల్ స్పూన్లుబీ కుంకుమపువ్వు- తగినంతబీ పాలు - 2 టేబుల్ స్పూన్లుబీ ఉప్పు - తగినంతబీ బిర్యానీ రైస్: బాస్మతి బియ్యం - 1 1/2 కప్పుబీ ఉప్పు - తగినంతబీ నూనె - 1 టీ స్పూన్.

తయారీ:✓చేపలు కాకుండా మిగతా పదార్థాలన్నీ ఒక పాత్రలో వేసి కలిపి పక్కన ఉంచాలి. ఉప్పు, కారం సరిపోయిందో లేదో చెక్ చేసుకోవాలి. దీంట్లో చేప ముక్కలు వేసి కలపాలి✓విడిగా గోరువెచ్చని పాలలో కుంకమపువ్వు వేసి కలిపి పక్కనుంచాలి ✓బాస్మతి బియ్యం కడిగి అరగంట నీళ్లలో నానబెట్టాలి. తర్వాత జల్లెడలో పోసి వడకట్టాలి✓ఒక గిన్నెలో 6 కప్పుల నీళ్లు పోసి టీ స్పూన్ నూనె, ఉప్పు వేసి పొయ్యి మీద పెట్టి మరిగించాలి ✓వడకట్టిన బియ్యం మరుగుతున్న నీళ్లలో వేసి ఉడికించాలి. అయితే, ఆఫ్ బాయిల్ కాగానే వడకట్టి పక్కనుంచాలి. మరొక గిన్నెలో కొద్దిగా నూనె వేసి చేప ముక్కలను రెండు వైపులా బంగారు రంగు వచ్చేలా వేయించి తీయాలి✓దాంట్లోనే మరికొద్దిగ నూనె వేసి ఉల్లిపాయల తరుగు వేసి వేయించాలి.✓దాంట్లోనే మిగతా అన్ని దినుసులు వేసి కొద్దిగా వేయించాలి. అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వేయించాక టొమాటో ముక్కలు ఉడికించాలి. గరం మసాలా, ధనియాలపొడి, కారం వేసి వేగాక పెరుగు వేసి కలపాలి. ఈ మిశ్రమం చిక్కబడేలా ఉడికించాలి. ✓ఒక మందపాటి పెద్ద గిన్నెలో అడుగున కొద్దిగా గ్రేవీని ఒక లేయర్‌గా వేయాలి. దాని మీద సగం ఉడికిన అన్నాన్ని మరొక లేయర్‌గా వేసి ఆ పైన పుదీనా, కొత్తిమీర చల్లాలి. ఆ పైన వేయించిన చేప ముక్కలు కొన్ని ఉంచాలి. వాటి మీదుగా మళ్లీ అన్నం.. దాని మీద కొత్తిమీర-పుదీన- ఉల్లిపాయలు, కుంకుమపువ్వ పాలు.. ఆ పైన మళ్లీ చేప ముక్కలు.. ఆ పైన అన్నం.. ఇలా అన్ని లేయర్లు పూర్తి చేయాలి. గిన్నె పైన మందపాటి మూత పెట్టి గోధుమపిండి ముద్దతో సీల్ చేయాలి. మంట పెంచి 2 నిమిషాలు ఆ తర్వాత మంట బాగా తగ్గించి 10 నుంచి 15 నిముషాలు ఉంచాలి✓మంట ఆర్పేసి మరో పది నిమిషాలు ఉంచి మూత తీయాలి. వడ్డించడానికి ఫిష్ బిర్యానీ రెడీ. సన్నని స్లైసులుగా తరిగిన ఉల్లిపాయలు, కొత్తిమీర, పెరుగు లేదా రైతాతో వడ్డించాలి.

**చేపలు జీవనయాన తెరచాపలు :** ప్రాచీన భారతీయ వైద్య శాస్త్రమైన ఆయుర్వేదం ప్రకృతి సిద్ధమైన ఆహారపదార్థాల్ని అనేక రకాలుగా విభజించింది. కృతాన్నాలను (వండుకొని తయారుచేసినవి) కూడా వివరించింది. వీటిలోని పోషక విలువలు, ఔషధ ప్రయోజనాలను కూడా సమీక్షించింది. వీటిలో ఒకటి 'మత్స్య (చేపలు) వర్గం'. ఆకారం, రంగు, పరిమాణం, అవి పెరిగే ప్రదేశం... వీటిని బట్టి వివిధ రకాలైన చేపల గుణగణాలు 'భావప్రకాశ సంహిత'లో గోచరిస్తాయి. ఆయుర్వేదం భూప్రదేశాన్ని మూడుగా విభజించింది. జాంగల దేశం (చెట్లు ముమ్మరంగా ఉండే అరణ్య ప్రదేశాలు), ఆనూప దేశం (నీటి ప్రాబల్యం అధికంగా ఉండే ప్రాంతాలు), సాధారణ దేశం (పైన చెప్పిన రెండింటి కంటె భిన్నమైన జనావాస ప్రాంతాలు). చేపలు ఆనూప దేశపు జీవులు. కనుక స్థూలంగా కఫ ప్రకోపకారకాలు. వాటిలో కొన్ని ముఖ్యమైన వాటిని పరిశీలిద్దాం.

రోహిత: (ఎర్ర మీను): వీటి పొట్ట, మూతి, కళ్లు, రెక్కలు ఎర్రగా ఉండి, తోక మాత్రం నల్లగా ఉంటుంది. అన్ని రకాలలోనూ తియ్యగా ఉంటుంది. కొద్దిపాటు వగరు కూడా ఉంటుంది.

**గుణాలు:** వాతహరం. అతిగా వేడి చేయదు. వృష్యం (శుక్ర, వీర్యవర్ధకమై కామోత్తేజకరం), అర్దిత వాతాన్ని (ముఖంలో సగ భాగానికి వచ్చే పక్షవాతం) తగ్గిస్తుంది. శాలాక్య తంత్రరోగాల్ని (మెడకు పైభాగాన ఉండే వివిధ అవయవాలకు వచ్చే వ్యాధులు) చాలా వరకు పోగొడుతుంది. (చేప తలకు ఈ ప్రభావం ఉంది).

రోహితః సర్వమత్స్యానాం వరో" వృష్యః అర్దితారిక్తజిత్"
కషాయానురసః స్వాదుః వాతఘ్నో న అతి పిత్త కృత్
ఊర్ధ్వ జత్రుగతాన్ రోగాన్ హాన్యాత్ రోహిత ముండకమ్"

శిలీంధ్ర (పుట్టకొక్కు): రుచిగా ఉంటుంది. బలాన్ని చేకూరుస్తుంది. బరువైన ఆహారం, కఫకరం. వాతపిత్త లక్షణాలను హరిస్తుంది. ఆమవాతాన్ని కలుగచేస్తుంది. (జీర్ణప్రక్రియ కొరవడి, కండరాలకు, కీళ్లకు ఇబ్బంది కలిగిస్తుంది)

పాఠీనః (వేయి కోరలు గల చేప): ఇది మాంసాహారి. ఎక్కువగా నిద్రపోతుంది. ఇది తిన్నవారి రక్తాన్ని దూషించి చర్మరోగాలు కలిగిస్తుంది. (పాఠీనః శ్లేష్మలో బల్యో నిద్రాళుః పిశితాశనః' దూషయేత్ రుధిరం పిత్తం, కుష్ఠరోగం కరోతి చ) ఇంకా చాలా రకాలను చెప్పారు. భంగుర, మోచికా, శృంగి, ఇల్లీస, శుష్కలీ, గుర్గర, కవికా, వర్మ.. మొదలైనవి.

సపాద మత్స్యః (కాళ్లు గలది): ఇది శరీరంలోని కొవ్వుని కరిగిస్తుంది. (మేదోహరం). మెదడుకి పదును పెట్టి తెలివితేటలు పెంచుతుంది (మేధాకరం). నాలుకకు రుచిని కలిగిస్తుంది. వాతపిత్తకరం. (సపాద మత్స్యోమేధాకృత్ మేదః క్షయకరః, చ సః వాతపిత్త కరశ్చాపి, రుచికృత్ పరమో మతః)

క్షుద్ర మత్స్యాలు: (చిన్న చేపలు): తేలికగా జీర్ణమై, బలకరమై, త్రిదోష వికారాలను పోగొడుతుంది. మరీ చిన్నవిగా ఉన్న చేపలు (అతి సూక్ష్మాలు) దగ్గును తగ్గిస్తాయి. కాని పుంస్త్వమును (మగతనపు శక్తిని) కూడా పోగొడతాయి.

మత్స్యాండః: (చేప గుడ్లు): నీరసాన్ని పోగొట్టి బలాన్ని వృద్ధి చేస్తాయి. కామశక్తిని విపరీతంగా పెంచుతాయి.

ఎండు చేపలు: (శుష్క మత్స్య): కొత్తవి బలకరమే గాని సరిగా జీర్ణం కావు. మలబంధం చేస్తాయి.

దగ్ధ మత్స్యాః (కాల్చిన చేపలు): చాలా శ్రేష్ఠం. పుష్టికరం.

నివాసభేదాన్ని బట్టి గుణాలు:

నూతులలో పుట్టినవి: శుక్రకరం, మూత్రకరం, చర్మరోగ కారకం.సరస్సునందు పుట్టినవి: జిడ్డుగా ఉండి రుచికరంగా ఉంటాయి. బలకరం, వాతహరం.నదిలో పుట్టినవి: బరువాహారం, కొంచెం వేడి చేస్తాయి. వాతహరం, రక్తాన్ని స్రవింపచేసే గుణం ఉంది. వృష్యం.

**మడుగులోనివి:** తేలికగా జీర్ణమై కొంచెం వేడి చేస్తాయి. జిడ్డుగా, చల్లగా ఉంటాయి.

చెరువులోనివి: బరువాహారం. వీర్యవర్ధకం. మలమూత్రాల్ని సాఫీ చేస్తాయి. ఆయువును, దృష్టిని, బుద్ధిని పెంచుతాయి. హేమంతంలో నూతిలోనివి, శిశిరంలో సరస్సులోనివి, వసంతంలో నదిలోనివి, గ్రీష్మంలో మడుగులోనివి, వర్ష రుతువులో చెరువులోనివి, శరదృతువులో ప్రవాహం (నదులు) లోనివి శ్రేష్ఠం. వర్ష రుతువులో నది చేపలు అపథ్యం (హాని చేస్తాయి) ఆధునిక జీవశాస్త్రం రీత్యా: (కొన్ని ముఖ్య రకాలు: సాల్మన్, తునా, రెయిన్‌బో ట్రౌట్, పాసిఫిక్ హాలిబట్, మకెరెల్, కాడ్, సార్డైన్, హెర్రింగ్ జిడ్డుగా ఉండే రకాలైన సాల్మన్, తునా చేపలలో మాంసకృత్తులు హెచ్చుగా ఉంటాయి. కొలెస్టరాల్, శాట్యురేటెడ్ కొవ్వులు తక్కువగా ఉంటాయి. విటమినులు (ఎ, బి, డి) లవణాలు, జింక్, ఐరన్ మెండుగా ఉంటాయి. గుండె ఆరోగ్యానికి దోహదపడే ఒమేగా -3 ఫాటీ యాసిడ్స్ బాగా ఉంటాయి. శరీర బరువు తగ్గటానికి చేపలు మంచి ఆహారం.గమనిక: చేపలను వండేటప్పుడు వాడే ఉప్పు, ఇతర మసాలా ద్రవ్యాలు, నూనెల వల్ల, పచ్చి చేపలలో ఉండే పోషక విలువలు, గుణధర్మాలు చాలావరకు తగ్గిపోతాయి,

## చరిత్రకు అందని స్వాతంత్ర్య సమరయోధులపై

# గ్రంధరచన అభినందనీయం

### ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ వెల్లడి

-చరిత్రలో మంచిని మాత్రమే స్వీకరించి దేశాభివృద్ధికి దోహదపడాలి

-ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నసీర్ అహమ్మద్ యువతకు పిలుపు

-దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో

- ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శన







**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** చరిత్రకు అందని స్వాతంత్ర్య సమరయోధులపై గ్రంధాలు రచించడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. ఫ్రీడమ్ ఫైటర్స్ ఎక్స్ పో నిర్వహణ కమిటి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని డీఆర్ డబ్ల్యూ కళాశాలలో రెండు రోజుల పాటు జరగనున్న 400 మంది స్వాతంత్ర్య సమరయోధుల వర్ణ చిత్రాల ప్రదర్శన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలను విద్యార్థులు, నిర్వాహకులతో కలసి ఎమ్మెల్యే ఆసక్తిగా తిలకించారు. స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలో ముస్లింల పాత్ర చాలా కీలకమైందని, మహానుభావులు పోరాట యోధుల చిత్ర ప్రదర్శనను గూడూరులో ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. ప్రముఖ చరిత్ర పరిశోధకులు నసీర్ అహమ్మద్ రచించిన చరితార్థులు ఆల్బమ్ నుండి సేకరించిన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను గూడూరులో ప్రదర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చరిత్రను తెలుసుకోవాలన్నారు. జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు ప్రముఖుల జీవితవిశేషాలను మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల ఎంతోమంది విద్యార్థినులను ఉన్నతంగా తీర్చిదిద్దిందన్నారు. ఎంతో గొప్ప చరిత్రను సాధించిందన్నారు. ఈ కళాశాలలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాల ప్రదర్శనను ఏర్పాటు చేసిన ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో నిర్వహణ కమిటీ సభ్యులను అభినందించారు. ముస్లింలు సహజంగానే పోరాట పటిమ కలిగిన వారన్నారు. ఆ స్వాతంత్ర్య సమరయోధుల వారసులే నేటి ముస్లింలని తెలిపారు. ప్రముఖ చరిత్ర పరిశోధకులు సయ్యద్ నసీర్ అహమ్మద్ మాట్లాడుతూ చరిత్రలో రెండు కోణాలుంటాయన్నారు. మంచిని మాత్రమే స్వీకరించి భారతదేశ ఔన్నత్యానికి యువత పాటుపడాలన్నారు. యువత వాస్తవ చరిత్రను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డీఆర్ డబ్ల్యూ మహిళా కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి 320 మంది స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను వెలికి తీయడం చాలా గొప్ప విషయమన్నారు. 1998 నుండి ఇప్పటివరకూ నసీర్ అహమ్మద్ పరిశోధనలు చేస్తూ లిఖించిన చరితార్థులు 1, 2 ఆల్బమ్స్ సమాజంలో విశేష ఆదరణ పొందాయన్నారు. ఈ సదస్సుకు మైనారిటీ నాయకులు ఎండీ. అబ్దుల్ రహీం అధ్యత వహించారు. షఫీ మౌలానా నసీర్ అహ్మద్ జీవిత విశేషాలను వివరించారు. ఎఫ్ఎఫ్ఈ కమిటీ కన్వీనర్ జమాలుల్లా మాట్లాడుతూ ఆవాజ్ కమిటీ సౌజన్యంతో జిల్లాలోనే తొలిసారిగా స్వాతంత్ర్య సమరయోధుల 400 వర్ణచిత్రాల ప్రదర్శన నిర్వహించడం, ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్, పట్టణ ప్రముఖులు హాజరవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఎఫ్ఎఫ్ఈ కమిటీ సభ్యులు, ప్రజా సంఘాలు, హాజరైన టీడీపీ, వైసీపీ, సీపీఐ, సీపీఎం, బీఎస్పీ నాయకులు, పట్టణ ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యం, విద్యార్థులు, డీఆర్ డబ్ల్యూ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నసీర్ అహమ్మద్ స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను చూపుతూ వారి చరిత్రను కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డబ్ల్యూ మహిళా కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. అబ్దుల్ సాలార్, ఎఫ్ఎఫ్ఈ కమిటీ సభ్యులు ఎండీ అబ్దుల్ రహీం, ఎస్కె. కాలేషా, ఆవాజ్ కమిటీ నెల్లూరు జిల్లా కార్యదర్శి రషీద్, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా, షఫీ మౌలానా, ఎండీ. అన్వర్ బాష, యస్ధాని భాయ్, ఇలియాజ్, టీడీపీ, వైసీపీ, సీపీఐ, సీపీఎం, బీఎస్పీ నాయకులు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, ఎండీ. అబ్దుల్ రహీం, ఇజ్రాయెల్ కుమార్, జహాంగీర్, ఎండీ. నాజర్, పెంచలయ్య, జీలానీబాష, సద్దాం హుస్సేన్, అల్లీ హుస్సేన్, శ్రీనివాసులు, ముర్తుజ, మగ్దూమ్ మొహిద్దున్, జలీల్ పట్టణ ప్రముఖులు, డీఆర్ డబ్ల్యూ కళాశాల ఆధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ బాస్‌కు ఓటమి భయం..!

**హైదరాబాద్ :** తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల వేడి రాజుకుంటున్నా రెండు సార్లు అధికారం చెలాయించిన బీఆర్ఎస్‌లో మాత్రం చలనం కనిపించడం లేదు. తమకు అంతో ఇంతో పట్టున్న కరీంనగర్ నుంచి తాము పోటి చేస్తామని పలువురు ఆశావహులు ముందుకొస్తున్నా.. గులాబి బాస్ మాత్రం పోటీకి ససేమిరా అంటున్నారంట. ఏ ఎన్నికలు అయినా ఉప ఎన్నికలు అయినా సై అంటూ గేరు మార్చి స్పీడ్ పెంచే కారు పార్టీలో ఈ సారి మాత్రం అసలు కదలికే కనిపించడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతున్నా.. ఆ పార్టీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఇప్పటికీ ఇంకా సైలెంట్‌గా ఉండడానికి కారణం ఏంటి?తెలంగాణ రాష్ట్రం లో ఖాళీ అయిన రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకి నోటిఫికేషన్ విడుదల అయ్యింది. నామినేషన్ల పర్వం కొనసాగుతుంది.. అయితే ఆ ఎన్నికలతో తమకేం సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు గులాబీ పార్టీ పెద్దలు.. లోక్‌సభ ఎన్నికల ఫలితాల ఎఫెక్ట్‌తో.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ అంటే భయపడి పోతున్నట్లు కనిపిస్తున్నారు. నామినేషన్ల పర్వం కొనసాగుతున్న ఇప్పటికి పోటీ చేసే విషయంలో స్పష్టత ఇవ్వడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పరాజయం పాలైతే ఆ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై మరింత రిఫ్లెక్ట్ అవుతుందన్న ఆందోళనతో ఈ ఎన్నికలకు దూరంగా ఉండాలని భావిస్తున్నారంట.వాస్తవానికి పట్టభద్రులు, ఉపాధ్యాయులకి పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిందేమి లేదు. ముఖ్యంగా ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రెండు సార్లు అధికారంలో ఉన్న పట్టభద్రుల సమస్యలు తీర్చడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలం అయ్యిందన్నది కాదనలేని వాస్తవం.. ఇది గత ఎమ్మెల్సీ ఎన్నికలలోనే రుజువు అయ్యింది. శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉండాలని అధికారం లో ఉన్న బీఆర్ఎస్‌ని కాదని పెద్దాయన జీవన్ రెడ్డి కి పట్టం కట్టారు కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటర్లు.అధికారం లో ఉన్నప్పుడే పట్టభద్రులు తిరస్కరించడంతో.. ఈసారి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయాలంటేనే ఆమడ దూరంలో ఉంటుంది బీఆర్ఎస్.. అసెంబ్లీ ఎన్నికలలో పరాజయంతోనే కుంగి పోయిన కారు పార్టీకి పార్లమెంటు ఎన్నికలలో కోలుకోలేని దెబ్బ తగిలింది. ఒక్క ఎంపీ సీటు కూడా గెలుచుకోలేక గుండుసున్నాకే పరిమితం అయ్యింది. రెండు సార్లు అధికారం వెలగపెట్టిన ఆ పార్టీకి సగం లోక్‌సభ స్థానాల్లో డిపాజిట్లు కూడా దక్కలేదంటే.. ప్రజలు ఆ పార్టీని ఏ స్థాయిలో తిరస్కరించారో అర్థమవుతుంది.ఆ దెబ్బతో పార్లమెంటు ఎన్నికల తరువాత గులాబాస్ కెసిఆర్ పూర్తిగా ఫాంహౌస్ కే పరిమితం అయ్యారు. ఆయన అధికారం లో ఉన్నప్పుడు ఏనాడు కూడా బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణం పై దృష్టి పెట్టలేదు. ఎవరిని నిలబెట్టినా తన ముఖం చూసి ఓటేస్తారన్న ఓవర్ కాన్ఫిడెన్స్‌తో సంస్థాగతం పార్టీని బలోపేతం చేయాలన్న అంశాన్నే పట్టించుకోలేదు. ఆ ప్రభావం ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. గతంలో బీఆర్ఎస్‌లో చేరడానికి నేనంటే నేనని పోటీ పడి వచ్చిన నాయకులు ఇప్పుడు నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఉద్యమం సమయం నుంచి ఆ పార్టీతో ఉన్న వారు తప్ప అధికారాన్ని చూసి వచ్చి చేరిన వారంతా కారు దిగేసి ఎవరి దారి వారు చూసుకుంటున్నారు.పార్లమెంటు ఎన్నికల తరువాత కేసీఆర్ ప్రజలకు దూరమవ్వడంతో.. బీఆర్ఎస్ పార్టీ జవసత్వాలు లేకుండా తయారైంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు ఎంత బూస్టప్ ఇవ్వడానికి ట్రై చేస్తున్నా.. వలసలు మాత్రం ఆగడం లేదు. ఉన్న నాయకులు, కేడర్ కూడా పార్టీ పిలుపు ఇస్తే తూతు మంత్రంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇంత జరుగుతున్నా బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణం కోసం ఒక్కటంటే ఒక్క మీటింగ్ కూడా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల ఓటమి తరువాత నిర్వహించలేకపోయారు.అటు చూస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెలాఖరులో భారీ బహిరంగసభ అంటున్నారు. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయి. అదే రోజు ఫలితాలు వెలువడతాయి. అంటే 28 రోజులు మాత్రమే ఉండే ఫిబ్రవరి నెల ఆఖరులో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. మరి అటువంటప్పుడు కేసీఆర్ భారీ బహిరంగ సభ ఎలా పెడతారో? అన్న డౌట్లు గులాబీ శ్రేణుల్లోనే వ్యక్తమవుతున్నాయి.ఏడాది నుంచి కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితమై .. అప్పుడప్పుడు స్టేట్‌మెంట్లకు పరిమితమవుతుండటంతో గులాబీ కేడార్ ఆయన్ని నమ్మే పరిస్థితి లేకుండా పోయింది. అది గ్రహించే అసలు ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సంగతే మర్చిపోయినట్లు కేసీఆర్ వ్యవహరిస్తున్నారంట. స్థానిక సంస్థలు సమీపించడానికి ముందు ఎమ్మెల్సీ పోరులో నిలబడి అంతో ఇంతో సత్తా చాటుకుంటే పార్టీకి జవసత్వాలు వచ్చేవని.. అయితే ఆయన అసలుకే కాడె వదిలేయడం కేడర్‌కు మింగుడు పడటం లేదంట. దాంతో క్యాడర్ కూడా అధిష్టానం లేని పట్టింపు మాకేం అనుకుంటున్నారో ఏమో అసలా ఎన్నికల గురించి ఆలోచించడమే మానేశారు.తెలంగాణలో బీఆర్ఎస్ గ్రౌండ్ లెవల్ నుండి బలంగా ఉండేది. ఉద్యమ పార్టీ నుంచి పొలిటికల్ పార్టీగా మారడంతో గట్టి క్యాడరే ఉంది. అయితే ఇప్పుడు కార్యకర్తలకి దిశానిర్దేశం చేసేవారే కరువయ్యారు. అటూ కేసీఆర్ పూర్తిగా రెస్ట్‌లో ఉండడం.. దిశానిర్దేశం చేయాల్సిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి కేసులతో అవినీతి మరకలు అంటుకోవడం.. ఆయన పార్టీ బలోపేతం కంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించడానికే ప్రాధాన్యత ఇస్తుండటం.. కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కాం కేసులో ఇరుక్కుని జైలుకి వెళ్ళిరావడం ఇప్పుడు బీఆర్ఎస్ ని పూర్తిగా డిఫెన్స్‌లో పడేసిందని చెప్పవచ్చు..ఇలాంటి పరిస్థితుల్లో కేడర్‌ని యాక్టివ్‌గా ఉంచాలంటే ఏదో ఒక యాక్టివిటీ కావాలి. ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపోటములు ఎలా ఉన్నా పోటీ చేస్తే పార్టీకి పునరుజ్జీవం వస్తుందని పార్టీ శ్రేణులు భావించాయి. అయితే ఎలాగూ పట్టభద్రులు గత ఎన్నికలలో కొర్రు కాల్చి వాతలు పెట్టారు. వారికి ఇస్తాన్న నిరుద్యోగ భృతి ఎలాగూ ఇవ్వలేదు. ఉద్యోగాల నోటిఫికేషన్ లు వేయలేదు. ఇంకా పట్టభద్రులు మనకేం అండగా ఉంటారనుకున్నారేమో గులాబీ బాస్ ఎప్పటిలాగే తన నిర్ణయం తాను తీసేసుకోవడంతో కేడర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతుంది.కరీంనగర్ మాజీ మేయర్, సివిల్ సప్లై కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తాను పోటీ చేస్తానని ముందుకు వచ్చినా కేసీఆర్ గ్రీన్ సిగ్నెల్ ఇవ్వడం లేదంట. ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డారు. హరికృష్ణ తన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ గా పోటీ చేయడానికి ముందుకు వచ్చి నాలుగు నెలల ముందు నుండే పట్టభద్రుల ఓటర్లను కలుస్తున్నారు. పట్టభద్రుల్లో హరికృష్ణకి పాజిటివ్ నెస్ ఉండడంతో బీఆర్ఎస్ నేతలు తమ పార్టీ తరుపున హరికృష్ణ బరిలో ఉంటే గెలిచే అవకాశం ఉందని కెటీఆర్, హరీష్‌రావుల దృష్టికి తీసుకెళ్లారంట. వారు ఆ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తే.. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎట్టి పరిస్థితుల్లో పోటీ చేసే అవకాశం లేదని ఆయన కుండబద్దలు కొట్టినట్లు చెప్పేశారంట. కేసీఆర్ దానికే ఫిక్స్ అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ భవిష్యత్తు ఎలా ఉండబోతుందో? ఇప్పటి నుంచే పార్టీ కేడర్ ఊహించేసుకుంటుందంట.

## తండేల్‌కు సిక్కోలుతో సంబంధం ఏంటి?

**శ్రీకాకుళం :** మత్స్యకారుల జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపించిన సినిమా 'తండేల్'. నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన ఈ చిత్రానికి దర్శకుడు చందు మొండేటి. శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకార గ్రామంలో జరిగిన యదార్థ ఘటనను ఇతివృత్తంగా తీసుకొని ఈ సినిమాను చిత్రీకరించారు. వాస్తవ ఘటనల ఆధారంగా అల్లిన ఫిక్షనల్ లవ్ స్టోరీ ఇది. హీరోయిన్ శ్రీకాకుళంలో ఉంటే.. హీరో పాకిస్తాన్ లో ఉంటాడు. తండేల్ అంటే గుజరాతీ పదం. గుజరాత్ లోని మత్స్యకారులు ఈ పదాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. తండేల్ అంటే లీడర్. కెప్టెన్ ఆఫ్ ద బోట్ అని అర్థం. వేటకు వెళ్లే సమయంలో ప్రతి బోటులోను పదిమందికి పైగా జాలర్లు ఉంటారు. ఒకేసారి బోట్లలో వేటకు బయలుదేరుతారు. జాలర్ల సమూహానికి లీడర్ గా ఉండే వ్యక్తిని తండ్రి అని పిలుస్తుంటారు. శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యకారులు జీవనాధారం కోసం ఏడాదిలో తొమ్మిది నెలల పాటు వేటకు వెళ్తారు. స్థానికంగా వేట గిట్టుబాటు కాక ఎక్కువమంది గుజరాత్ వెళ్తుంటారు. అక్కడ ప్రాచుర్యంలో ఉన్న తండేల్ పదం.. శ్రీకాకుళం జిల్లా మత్స్యకారులకు కూడా వాడుకగా మారింది.తాజాగా విడుదలైన తండేల్ చిత్రం శ్రీకాకుళం జిల్లాల వెలుగు చూసిన ఒక వాస్తవిక కథ. 2018 నవంబర్ 31న శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన 22 మంది మత్స్యకారులు అరేబియా సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. వీరంతా గుజరాత్ లోని వీరావల్ ప్రాంతంలో చేపల వేటకు సంబంధించి పనికి కుదిరారు. యాట జూలై, ఆగస్టు సమయాల్లో గుజరాత్ వెళుతుంటారు. తిరిగి ఫిబ్రవరి, మార్చి నెలలో స్వస్థలాలకు చేరుకుంటారు. జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు దీనినే అనుసరిస్తుంటారు.అయితే ఇలా వెళ్లిన శ్రీకాకుళం జిల్లా డి.మత్సలేశం గ్రామానికి చెందిన మత్స్యకారులు 2018 నవంబర్ 31న చేపల వేటకు వెళ్లారు. అరేబియా మహాసముద్రంలో పాకిస్తాన్ జలాల్లోకి ప్రవేశించారు. పాకిస్తాన్ పోస్ట్ గార్డులకు పట్టుబడ్డారు. మొత్తం నాలుగు బోట్లలో 22 మంది మత్స్యకారులు వేటకు వెళ్ళగా.. అందులో మూడు బోట్లు పాకిస్తాన్ జలాల్లోకి వెళ్లిపోయాయి. ఆ బోట్ల లో ఉన్న మత్స్యకారులు పాకిస్తాన్ బందీలుగా మారిపోయారు. ఈ విషయాన్ని మిగతా ఒక బోటులో ఉన్న మత్స్యకారులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అప్పట్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించింది. అప్పటి కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ పాకిస్తాన్ ప్రభుత్వంతో పలుమార్లు సంప్రదింపులు జరిపారు. అనేక చర్చలు జరిపిన తర్వాత చివరకు 2020 జనవరి 6న పాకిస్తాన్ చెర నుంచి మత్స్యకారులు విముక్తి అయ్యారు.

అయితే ఈ చిత్రం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ మండలం డి. మత్స్యలేసం గ్రామంతో ప్రారంభం అవుతుంది. ఒక విధంగా చెప్పాలంటే ఈ గ్రామానికి చెందిన మత్స్యకారుల జీవనాన్ని, విదేశీ జలాల్లో చిక్కుకోవడాన్ని ఇతివృత్తంగా తీసుకొని దర్శకుడు చందు మండేటి ఒక పర్ఫెక్ట్ లవ్ స్టోరీని క్రియేట్ చేయగలిగారు. ఎందుకుగాను చాలాసార్లు ఆ చిత్ర యూనిట్ శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశంలో పర్యటించింది. జిల్లాలోని మత్స్యకార ప్రాంతాల్లో స్థితిగతులను కూడా తెలుసుకుంది. పూర్తిస్థాయిలో శ్రీకాకుళం జిల్లా యాసను గ్రహించింది.

## వైసీపీ నుంచి మరో ఐదుగురు జంప్

వైసీపీకి షాక్ తప్పదా? ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నేతలు బయటకు వెళ్ళనున్నారా? అన్నింటికీ మించి ఓ ఐదుగురు ఎమ్మెల్యేలు ఒకేసారి జంప్ చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీకి దారుణ పరాజయం ఎదురయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన ఆ పార్టీకి దక్కింది కేవలం 11 స్థానాలే. ఓ ఐదు ఆరు జిల్లాల్లో అయితే కనీసం ఖాతా కూడా తెరవలేదు. అదే సమయంలో గెలిచిన 11 మందిలో జగన్మోహన్ రెడ్డి ఒకరు. పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి గెలిచారు. అలాగే మంత్రాలయం నుంచి బాలనాగిరెడ్డి, దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గెలుపు పొందిన వారిలో ఉన్నారు. అయితే మిగతా ఆరుగురు మాత్రం రిజర్వుడ్ నియోజకవర్గాల నుంచి గెలిచిన వారే. అయితే అందులో ఐదుగురు వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. దీనికి కారణం లేకపోలేదు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభను బహిష్కరించింది. కేవలం ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేసేందుకే సభకు హాజరైంది. అక్కడ నుంచి వివిధ కారణాలు చెబుతూ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదు. అదే సమయంలో శాసనమండలిలో మాత్రం వైసిపి ఎమ్మెల్సీలు పాల్గొంటున్నారు. వైసిపి పక్ష నేత బొత్స సత్యనారాయణ నేతృత్వంలో కూటమి ప్రభుత్వంపై గళం ఎత్తుతున్నారు. కానీ ఆ ఛాన్స్ ఎమ్మెల్యేలకు లేకపోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. పైగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. శాసనసభకు హాజరై ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలనుకుంటున్నారు కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు. కానీ అధినేత రాజకీయ కారణాలు చెబుతూ అడ్డుకోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి ఉంది.మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గత కొద్దిరోజులుగా వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇటీవల కర్నూలు జిల్లా వైసీపీ సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించిన ముఖం చాటేసినట్లు తెలుస్తోంది. పైగా ఆయన కూటమి ప్రభుత్వంపై సాఫ్ట్ కార్నర్ తో ఉన్నట్లు సమాచారం. ఇంకోవైపు విశాఖ జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే ఒకరు కూటమి పార్టీల నేతలతో సఖ్యతగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఓ అయిదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు ఒకేసారి టిడిపిలోకి ఫిరాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.అయితే కూటమిపటిష్టమైన స్థితిలో ఉంది. 164 అసెంబ్లీ సీట్లతో అంతులేని మెజారిటీతో ఉంది. తెలుగుదేశం పార్టీ 135 సీట్లతో తిరుగులేని ఆధిపత్యంతో ఉంది. అటువంటిది విపక్ష వైసిపి ఎమ్మెల్యేలు వస్తే తీసుకుంటుందా అన్న ప్రశ్న వినిపిస్తోంది.

2014లో టిడిపిలోకి 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అందులో కొందరు మంత్రి పదవులు దక్కించుకున్నారు. అయితే టిడిపికి అదో మాయని మచ్చగా మిగిలింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీలోకి సైతం ఓ నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అది కూడా వైసీపీకి ప్రతికూల ప్రభావం చూపించింది. ఇటువంటి అనుభవాల దృష్ట్యా చంద్రబాబు ఇప్పుడు ఈ ఐదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు వస్తామంటే తీసుకుంటారా? ఆ పరిస్థితి ఉందా? అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు. అయితే రాజకీయ వ్యూహంలో భాగంగా వైసీపీకి వారి గుడ్ బై చెప్పవచ్చు కానీ.. న్యూట్రల్ గా ఉంటూ వైసీపీ అధినేతను ఇబ్బంది పెట్టవచ్చు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## చైనా ఛాంగే మిషన్

**న్యూఢిల్లీ :** చంద్రునిపై అన్వేషణకు సంబంధించి చైనా మరింత ముందుకు దూసుకెళుతోంది. ముఖ్యంగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై నీటి నిల్వల కోసం స్మార్ట్ రోబోటిక్ 'ఫ్లయర్ డిటెక్టర్'ను పంపేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ తన కథనంలో వెల్లడించింది. భవిష్యత్తులో చంద్రునిపై శాస్త్రీయ పరిశోధనలు, మానవ స్థావరాల ఏర్పాటు కోసం చైనా ఇప్పటికే అనేక మిషన్లను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోంది.చైనా 2026లో చేపట్టనున్న ఛాంగే-7 మిషన్‌లో భాగంగా ఈ ఫ్లయింగ్ రోబో డిటెక్టర్‌ను చంద్రునిపైకి పంపనుంది. దీనితో పాటు ఒక ఆర్బిటర్, ల్యాండర్, రోవర్ కూడా ఈ మిషన్‌లో ఉండనున్నాయి. చంద్రుడి దక్షిణ ధ్రువంపై గడ్డకట్టిన మంచు (ఫ్రోజెన్ వాటర్) ఉన్న ప్రాంతాలను కనుగొనడం, ఆ నీటి ప్రయాణ మార్గాలను విశ్లేషించడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యం.ఈ మిషన్ ద్వారా చంద్రునిపై నీరు ఉన్న ప్రదేశాలను ఖచ్చితంగా గుర్తిస్తే, భూమి నుంచి నీటిని అక్కడికి తరలించాల్సిన అవసరం తగ్గిపోతుంది. దీని వల్ల వ్యయ భారం గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంతేకాదు, భవిష్యత్తులో చంద్రునిపై మానవ నివాసాల ఏర్పాటుకు ఇది కీలక ముందడుగు కానుంది. అంతర్జాతీయంగా చంద్ర, అంగారక అన్వేషణల్లో చైనా అత్యంత శక్తివంతమైన పోటీదారుగా ఎదుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.ఈ రోబో అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రూపొందించబడింది. ఇది గాల్లోకి ఎగిరిన తర్వాత డజన్ల కొద్దీ మైళ్లు ప్రయాణించగలదు. ఎగువ-దిగువ ప్రాంతాల్లో కూడా ఇది సులువుగా ల్యాండ్ అవ్వగలదు.ఎగుడుదిగుడు ప్రాంతాలపై సాఫీగా ప్రయాణించేందుకు ప్రత్యేకమైన కాళ్లు అమర్చారు. నాలుగు ఇంధన ట్యాంకులు, చిన్న థ్రస్టర్లు అమర్చారు. దీని టేకాఫ్, ల్యాండింగ్ అత్యంత సులభతరం చేశారు. మైనస్ 100 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకునేలా రూపొందించారు.ఈ రోబో ఎలా పనిచేస్తుందో వివరిస్తూ ప్రాజెక్ట్ డిప్యూటీ చీఫ్ డిజైనర్ టాంగ్ యూహువా మాట్లాడుతూ, "మనిషి ఎత్తైన ప్రదేశం నుంచి దూకినప్పుడు కాళ్లను కొంచెం మడతపెట్టుకుంటాడే, ఇదీ అలాగే కదలుతుంది. కఠినమైన భౌగోళిక ప్రాంతాల్లో కూడా ఇది స్వేచ్ఛగా తిరగగలదు" అని తెలిపారు.భవిష్యత్తులో చంద్రునిపై శాస్త్రీయ పరిశోధనలతో పాటు మానవ స్థావరాల ఏర్పాటు చేయాలని చైనా భావిస్తోంది. ఇందుకోసం మూల??త సేవలు, నీటి వనరులు, నివాస ఏర్పాటుకు అవసరమైన క్షేత్రస్థాయి పరిశోధనలు ఇప్పటికే చేపట్టింది. 2026లో ఛాంగే-7 మిషన్ విజయవంతమైతే, చంద్రునిపై స్థిరమైన మానవ నివాసాలకు మార్గం సుగమమవుతుంది.చంద్రునిపై నీటి వనరుల గురించి ఖచ్చితమైన సమాచారం లభిస్తే, భవిష్యత్తులో అంగారక అన్వేషణను కూడా మరింత వేగంగా కొనసాగించవచ్చు. అందుకే, చంద్రునిపై స్థిరమైన స్థావరం ఏర్పాటు చేయడం ద్వారా అంగారక యాత్రల వ్యయాన్ని తగ్గించుకోవాలని చైనా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రాజెక్ట్ చీఫ్ డిజైనర్ వూ వెరెన్ మాట్లాడుతూ, "ఛాంగే-7 మిషన్ భారీ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీన్ని మైనస్ 100 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకునేలా రూపొందించాం. ఇది భవిష్యత్తు చంద్ర అన్వేషణకు అత్యంత ముఖ్యమైన మిషన్" అని వ్యాఖ్యానించారు.చైనా ఇప్పటికే తన సొంత తియాన్‌గాంగ్ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించింది. అంతేకాకుండా, అక్కడ వ్యోమగాములను పంపించి ప్రయోగాలను కూడా విజయవంతంగా నిర్వహించింది. ఇప్పుడు చంద్రుడిపై మరింత విస్తృతంగా పరిశోధనలు చేయాలని చూస్తోంది.

## ఆపరేషన్ అరణ్య...

**విజయవాడ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయితీ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ పంచాయితీలలో ఎలాంటి సంస్కరణలు తీసుకొచ్చాడో మనమంతా చూస్తూనే ఉన్నాం. కేవలం ఆరు నెలల కాలం లో పల్లెల్లో ఉండే సమస్యలన్నిటినీ గ్రామసభలు ద్వారా తెలుసుకొని, వాటిని పరిష్కరించి, ప్రతీ పల్లెలోనూ రోడ్లను వేయించి చరిత్ర సృష్టించాడు. దేశం మొత్తం ఈ విషయం లో మన ఆంధ్ర ప్రదేశ్ వైపు చూసేలా చేసాడు. రెండవ విడత గ్రామసభలు ఏర్పాటు చేసేలోపు, పవన్ కళ్యాణ్ తాను తీసుకున్న శాఖలలో ఒకటైన అటవీ శాఖపై ఇప్పుడు దృష్టి పెట్టాడు. అడవులను కేంద్రంగా చేసుకొని ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయో మనమంతా చూస్తూనే ఉన్నాం, ముఖ్యంగా శేషాచలం అడవుల్లో దొరికే ఎర్ర చందనాన్ని దోచుకుంటూ విదేశాలకు అక్రమ రవాణా చేయడం ఎన్నో దశాబ్దాల నుండి మనం చూస్తూనే ఉన్నాం. దురదృష్టం ఏమిటంటే అప్పట్లో పోలీసులే స్మగ్లర్లకు దారి చూపించేవారు. పవన్ కళ్యాణ్ 'ఆపరేషన్ అరణ్య' పేరుతో మన రాష్ట్రంలో ఉన్న అధ్వనులను ధ్వంసం చేస్తున్న వాళ్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యాడు. ఈ 'ఆపరేషన్ అరణ్య' ద్వారా ముఖ్యంగా ఆయన ఎర్రచందనం అక్రమ రవాణా చేసేవారిపై ఉక్కుపాదం మోపనున్నాడు. అందుకు సంబంధించి అటవీ శాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసాడు. అంతే కాకుండా అటవీ భూములను ఆక్రమించిన వారిపై కూడా ఆయన చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ మొదలు పెట్టాడు. ఈ రెండు అంశాలలో ఇప్పటి వరకు చిన్నవాళ్లను టార్గెట్ చేసింది చాలు, ఇక నుండి పెద్దవాళ్ళను టార్గెట్ చేయాలనీ ఈ సందర్భంగా పోలీసులకు ఆదేశాలు జారీ చేశాడు. ఈ ఆపరేషన్ ద్వారా ఆయన వన్య ప్రాణుల సంరక్షణ వైపు కూడా ప్రత్యేక దృష్టి సారించాడు. అనేక ప్రాంతాల్లో ఏనుగులు అడవుల నుండి తప్పి పోయి జన సంచారం ఉన్న చోటుకి వచ్చి విధ్వంసం సృష్టించడం వంటివి మనం చాలానే చూసాము. అలాంటి పరిస్థితులను రాకుండా చేయడానికి ఆయన చర్యలు చేపట్టబోతున్నాడు.అంతే కాకుండా అటవీ భూములను విస్తరింపజేసి పచ్చదనం ఉట్టిపడేలా ఆయన పలు జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ఓవరాల్ గా ఆయన పంచాయితీ శాఖలో ఎలాంటి విప్లవత్మమక మార్పులు తీసుకొచ్చాడో, అలాంటి మార్పులు అటవీ శాఖలో కూడా తీసుకొచ్చేందుకు ఫుల్ ఫోకస్ పెట్టాడు. ఇందులో ఆయన ఎంత వరకు సక్సెస్ అవుతాడో చూడాలి. అటవీ భూములను ఆక్రమించుకున్న వారిలో కేవలం వైసీపీ నాయకులు మాత్రమే కాదు, కూటమి నాయకులు కూడా ఉండొచ్చు. మరి వాళ్లపై కూడా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటాడా లేదా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. రాయలసీమ ప్రాంతం లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దందా ఎలాంటిదో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మరి ఆయనకీ ఎదురుగ నిలబడి పవన్ కళ్యాణ్ అతన్ని ఆటలను అరికట్టగలడా లేదా అనేది చూడాలి. ఒకవేళ అరికట్టగలిగితే పవన్ కళ్యాణ్ హిస్టరీ క్రియేట్ చేసిన వాడు అవుతాడు.

## శ్రీకాళహస్తిలో బిజెపి నాయకుల సంబరాలు



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలోని స్థానిక బేరవారి మండపం వద్ద బిజెపి నాయకులు శనివారం సంబరాలు నిర్వహించుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ పార్టీ అధికారం వైపు దూసుకుపోతుండడంతో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ దేశ ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని దీనికి ఉదాహరణగా నేడు బిజెపి ప్రభుత్వం ఢిల్లీ పీఠంపై జెండా ఎగురవేయడం అని అన్నారు. ఆప్ ప్రభుత్వం ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారని ఆయన అన్నారు. లిక్కర్ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన క్రేజీ వాల్ ను తిరస్కరించారని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి హవా కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేడారం సుబ్రహ్మణ్యం రెడ్డి, గరికపాటి రమేష్ బాబు, నాగరాజు, ఢిల్లీ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో భక్త కన్నప్ప పూజలు





శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)శ్రీ భక్త కన్నప్ప ముక్తి చెందిన రోజు ఈ రోజే మకర మాసం మృగశిర నక్షత్రం నందు భక్త కన్నప్ప ఆరు రోజులు పూజ అనంతరం మృగశిర నక్షత్రమునందు భక్త కన్నప్ప ముక్తి చెందిన సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం లో ఉన్న శ్రీ భక్త కన్నప్ప స్వామి వారికి పలు రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకించి, శ్రీ భక్తకన్నప్ప స్వామి వారిని శోభమయంగా అలంకరించి విశేష పూజలు దీప దూప నైవేద్యాలను సమర్పించారు.

## పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాలి - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

**చిన్న బోనాల సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయం తనిఖీ**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్)పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వసతి గృహం ఆవరణను పరిశీలించారు. అక్కడి నుంచి కిచెన్, స్టోర్ రూంకు వెళ్లి సరుకుల నాణ్యత, ఆహార పదార్థాలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులు చదువుతుండగా, వెళ్లి పరిశీలించారు. సిలబస్ ఎక్కడి వరకు పూర్తి అయిందని ప్రిన్సిపాల్ ను ఆరా తీశారు. ఇప్పటికే పూర్తి అయిందని, ప్రస్తుతం రివిజన్ చేయిస్తున్నామని కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ థెరిసా తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపేలా సిద్ధం చేయాలని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ సంబరాల్లో బీజేపీ శ్రేణులు.



కాప్రా (ప్రశ్నన్యూస్ )ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఘనవిజయం సాధించడంతో కుషాయిగూడ ఇసిఐల్ చౌరస్తాలో బీజేపీ పార్టీ నాయకులు బాణ సంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలుచేసుకున్నారు. 27సంవత్సరాల తరువాత దేశ రాజధాని ఢిల్లీలో బీజేపి పార్టీ అధికారం లోకి రావడం చాలా సంతోషంగా ఉందని ప్రధాన మంత్రి మోదీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి చెందుతుందని, మోదీ మీద ఉన్న నమ్మకంతో ఢిల్లీ ప్రజలు ఓట్లు వేసి గెల్పించారని ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి లో కూరుకుపోయిందని,ప్రజలు బీజేపీ ని నమ్మి ఓట్లువేసి గెలిపించారాని ప్రజల నమ్మకాన్ని మోదీ నిలబెట్టుకుంటారని ఆశబావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రమేష్ యాదవ్, మర్రి మోహన్ రెడ్డి టీ.కృష్ణారెడ్డి, చిత్తారీ ముదిరాజ్,కుంటల కిరణ్ కుమార్,కె.వంశీ, కిషోర్ చారి, రామసాని ప్రభాకర్ రెడ్డి, ఏనుగు సీతారామరెడ్డి, ఏనుగు మంజుల రెడ్డి, కాంతలా పాపిరెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత నేత రేవంత్ రెడ్డి

**రేవంత్ రెడ్డి చిత్రపటం కు పాలభిషేకం**



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో అమలు చేసి దళితుల జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత నేత రేవంత్ రెడ్డి అంటూ అంబర్ పేట ఆలీ కేఫ్ చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బోయ రమణ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తొలుపునూరి కృష్ణ గౌడ్, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, పోలినేని రామ్మోహన్ రావు, విజితా రెడ్డి, మురళికృష్ణ, శ్రవణ్ కుమార్, మహేష్, దేవానంద్, రవీందర్,పద్మా, రేణుక, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో సేవాలాల్ జయంతి సందర్భంగా వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్ రేకులపల్లి తండాలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ




అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ పాల్గొని సేవలాల్ మహారాజ్ కి పూజలు చేసి ఈ టోర్నమెంటును ప్రారంభించారు. అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ ని సేవాలాల్ సేన వారు శాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ మాట్లాడుతూ చదివే కాకుండా ఆటలు పోటీల్లో పాల్గొంటే యువకులకు ద్రుడత్వం వస్తుంది కాబట్టి ఇలా కార్యక్రమాలు టోర్నమెంట్ లు నిర్వహించడం చాలా మంచి పరిణామం దీనివల్ల మానసిక ఉల్లాసము వస్తుంది. దాని ద్వారా మనిషి అత్యుత్తమంగా తయారవుతారు.

ఆటలపోటీలలో గెలిచిన వారికి స్పోర్ట్ కోటాలో ఉద్యోగాలు వస్తున్నాయి అందుకని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందవచ్చు నాని వారిని ప్రోత్సహించేలాగా ఈ టోర్నమెంటు మూడు రోజులు నిర్వహించడం జరుగుతుంది.

ఇందులో 24 వాలీబాల్ టీంలు, 20 క్రికెట్ టీం లు వచ్చినవి ఈ టీంలో గెలుపొందిన వారికి ప్రదమ బహుమతి ఐదు వేల రూపాయలు రెండవ బహుమతి రెండున్నర వేలు రూపాయలు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెసిబి సీను ధర్పల్లి సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, రేకులపల్లి మాజీ సర్పంచ్ రాజేందర్, సేవాలాల్ సేన అధ్యక్షుడు విజయేందర్, ఉపాధ్యక్షుడు రాజేష్, క్యాషియర్ జైపాల్, సభ్యులు సురేష్, శ్రీకాంత్, విజయ్, పురుషోత్తం, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ రాజకీయం ఇకనుంచి గల్లీలో కూడా మాదే విజయం

**- ఢిల్లీ గడ్డపై అడ్డ సాధించిన బిజెపి**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండాల కేంద్రం లో దేశ రాజధాని ఢిల్లీ గడ్డమీద నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి జెండా రెపరెపలాడుతున్న సందర్భంగా ధర్పల్లి మండల నాయకులు కార్యకర్తలు సాయంత్రం 6 గంటలకు హనుమాన్ మందిర్ వద్ద పటాకుల చప్పుడుతో పండగ చేసుకుంన్నారు. హనుమాన్ మందిర్ వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఢిల్లీ రాజకీయం ఇకనుంచి గల్లీలో కూడా మాదే విజయం అంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, కర్క గంగారెడ్డి, ఎన్ వెంకన్న, చిలుక మహేష్, సంబేటి గంగారం, మల్లయ్య, తాళ్ల రాము, లాఉద్య శ్రీనివాస్, శ్రీకాంత్, చిలుక నరేష్, తెడ్డు శంకర్, చెలిమెల భూమన్న, చెలిమెల రాజేశ్వర్, రాజశేఖర్, అమ్రు నాయక్, డొక్కా అశోక్, తిరుపతి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నా

## గొప్ప దార్శనికుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్

**- ప్రముఖ చరిత్ర పరిశోధకులు నసీర్ అహమ్మద్**

**- గూడూరులో ఘనంగా జాకీర్ హుస్సేన్ 138వ జయంతి వేడుకలు**



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) భారతదేశ 3వ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ గొప్ప దార్శనికుడని ప్రముఖ చరిత్ర పరిశోధకులు నసీర్ అహమ్మద్ అన్నారు. శనివారం దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో డాక్టర్ జాకీర్ హుస్సేన్ 138వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 23 ఏళ్ల వయస్సులో ఢిల్లీ సమీపంలో ఒక జాతీయ ముస్లిం విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, జామియా మిల్లియా ఇస్లామియా అనే పేరు పెట్టారన్నారు. ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డి చేశిరన్నారు. జామియా మిల్లియా ఇస్లామియాకు మార్గదర్శకుడిగా మారారన్నారు. ఆవాజ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ డాక్టర్ జాకీర్ హుస్సేన్ మహాత్మా గాంధీతో చేతులు కలిపి బ్రిటిష్ వారితో పోరాటానికి సిద్ధమయ్యారన్నారు. బేసిక్ విద్య పై కఠోర పరిశ్రమ చేశారన్నారు. భారతదేశంలో విద్యాభ్యుదయానికి శ్రమించారన్నారు. హుసేన్ ఉత్తమ దార్శనికుడిగా, భారత విద్యావిభాగ మార్గదర్శకునిగా గుర్తింపు పొందారన్నారు. తన వ్యక్తిగత సంపదనంతా భారతదేశానికి ధారబోసిన దేశభక్తుడు జాకీర్ హుస్సేన్ అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలకు గాను 1963లో కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని అందించిందన్నారు. అనంతరం జాకీర్ హుస్సేన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ సమితి రాష్ట్ర సమితి ఉపాధ్యక్షులు ఎంఎ. సాలార్, రాష్ట్ర ఉపకార్యదర్శి షేక్ జమాలుల్లా, ఎండీ. అన్వర్ బాష, షేక్ యస్థాని భాయ్, ఇలియాజ్, మొగల్ రఫీ, కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో జోరుగా 'బెల్ట్' అమ్మకాలు

**-రాజకీయ అండదండలతో ఇష్టారాజ్యం**

**-నాయకుల గుప్పిట్లో ఎక్సైజ్ అధికారులు..?**

**-ఉదాసీనంగా వ్యవహరిస్తున్న పోలీసులు**

సుజాతనగర్ (ప్రశ్న న్యూస్) మండలంలో మద్యం వైన్ షాపు నిర్వాహకులు బరితెగించారు. రాజకీయ అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వైన్ షాపు నిర్వహణలో నిబంధనలకు పాతరేసి దర్జాగా తమ దందా సాగిస్తున్నారు. అరికట్టాల్సిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, పోలీసు అధికారులు వారి గుప్పిట్లో పావులుగా మారారన్న విమర్శలు ఉన్నాయి. మండల పరిధిలో మొత్తం 2 మద్యం దుకాణాలు ఉండగా ఒక దుకాణాన్ని సిండికేట్ గా మార్చి అక్కడి నుండి మండల వ్యాప్తంగా ఉన్న బెల్ట్ దుకాణాలకు మధ్యం రవాణా చేస్తున్నారు. ఈ వ్యవహారం అంతా తెలిసినప్పటికీ సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో ఉండటం వల్ల పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి."రాజకీయ అండదండలతో ఇష్టారాజ్యం"ఇక్కడ వైన్ షాప్ దక్కించుకున్న వాళ్లు తమకున్న రాజకీయ పలుకుబడి ఉపయోగించుకుని తమను అడిగేదెవరు అన్నట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. మండల వ్యాప్తంగా సుమారు 200లకు పైగా బెల్ట్ షాపులకు అనధికారంగా అనుమతులు ఇచ్చి ప్రీమియం బ్రాండ్ మధ్యం తరలించి అమ్మకాలు జరుపుతున్నారన్నది బహిరంగ రహస్యం..."ఎనీ టైమ్ మధ్యం" నిర్దిష్టమైన సమయవేళలు పాటించకుండా బెల్ట్ దుకాణాల ద్వారా అమ్మకాలు సాగిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీనివల్ల గ్రామాల్లో గొడవలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ విషయం ఎక్సైజ్, పోలీస్ అధికారులకు తెలిసినా చోద్యం చూస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి.

## బ్యాడ్మింటన్ పోటీలను టాస్ వేసి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ సావిత్రి ఆధ్వర్యంలో జరుగుతున్న గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ 10వ రాష్ట్రస్థాయి షటిల్ వెటర్న్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 3వ రోజు క్రీడలను కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్ పాల్గొని టాస్ వేసి పోటీలు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడలను ప్రోత్సహించడంలో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందుంటామని ఈ రాష్ట్ర సాయి పోటీలను కొత్తగూడెంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ మధ్యకాలంలో జాతీయస్థాయి క్రీడలలో ఏజెన్సీ ప్రాంతంలో పుట్టిన క్రీడాకారులు ఘనమైన గొప్ప విజయాలు సాధించి జిల్లాకి ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అదేవిధంగా క్రీడలలో అద్భుతంగా రాణించిన విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రం లాల్ సింగ్ నాయక్ నిర్వాహకులతో కలిసి అందించారు. అనంతరం బ్యాడ్మింటన్ నిర్వహకులు లాల్ సింగ్ నాయక్ ని శాలువాతో సన్మానించి మెమొంటును అందించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాసపల్లి రాజేంద్రప్రసాద్, జిల్లా చైర్మన్ కె మహిధర్, మాలోత్ రవి, భూక్య కిరణ్, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి శంకర్ నిర్వాహక కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ ద్వారా వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ

**-మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు** : పాలకొల్లులో మంత్రి రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీఎస్సీ ఉచిత శిక్షణ తరగతులు శనివారం నాటికి 8వ రోజుకు ఈ తరగతులను మంత్రి రామానాయుడు సందర్శించారు . అవనిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వహకులు పూర్ణ సారధ్యంలో ఉదయం నుంచి ఎస్ జి టి, అన్ని సబ్జెక్టుల నిరుద్యోగ యువతీ యువకులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉమ్మడి బోధన తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే. ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా 16 వేల ఉపాధ్యాయ పోస్టులకు భర్తీకి తొలి సంతకం చేశారని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిగానే డీఎస్సీ నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరంలో గా. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు.



## తల మూవీ నుంచి 'ప్రేమ కుట్టిందంటే

# లిరికల్ వీడియో సాంగ్ విడుదల


అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో ఆయన తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా రూపొందిన సినిమా తల. రీసెంట్ గా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి చేతుల మీదుగా విడుదలైన ఈ మూవీ తమిళ్, తెలుగు ట్రైలర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. చూసిన వాళ్లంతా సూపర్బ్ అని మెచ్చుకుంటున్నారు. రణం తర్వాత అంతకు మించిన బ్లాక్ బస్టర్ ను అందుకోబోతున్నాడు అమ్మ రాజశేఖర్ అనే టాక్ కూడా వినిపిస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'ప్రేమ కుట్టిందంటే' అనే లిరికల్ వీడియో సాంగ్ ను విడుదల చేశారు. పాట వినగానే ఇమ్మీడియెట్ గా కనెక్ట్ అయిపోయేలా ఉంది. బిగ్ బాస్ ఫేమ్ ఎనర్జిటిక్ సింగర్ భోలే షావలీ పాడిన ఈ గీతాన్ని మ్యూజిక్ డైరెక్టర్ ధర్మతేజ రాశాడు. విశేషం ఏంటంటే.. ఈ పాటను తమిళ్ లో మల్టీ టాలెంటెడ్ లెజెండరీ పర్సనాలిటీ టి రాజేందర్ పాడారు. ఇలాంటి హుషారైన గీతాలకు టి. రాజేందర్ పెట్టింది పేరు.

అందుకే ఈ పాట తమిళ్ లోనూ ఊపేస్తోంది. ప్రధానంగా ఈ పాటను కమెడియన్ ముక్కు అవినాష్ పై చిత్రీకరించారు. ప్రేమలో పడితే ఎదురయ్యే సమస్యలు, కష్టాలు ఎలా ఉంటాయో అతను వివరిస్తున్నట్టుగా ఉంది సాహిత్యం. రణం చిత్రంలో అలీపై చిత్రీకరించిన 'నమ్మొద్దు నమ్మొద్దూ ఆడవాళ్లను నమ్మొద్దూ' అనే పాట ఎంత పెద్ద హిట్ అయిందో అంతకు మించిన హిట్ అయ్యే పాటలా ఉంది. 'చీమ ఎక్కడ కుడితే అక్కడే మంట పడుతుందయా.. దోమ కుట్టిందంటే వస్తుంది మలేరియా.. కానీ ప్రేమ కుట్టిందంటే పిచ్చెక్కిపోతుందయా' అంటూ మొదలైన ఈ పాటలో ఈ తరం యూత్ కు బాగా నచ్చేలా ఉంది సాహిత్యం. ప్రేమలో పడితే అమ్మాయిలు పెట్టించే ఖర్చులు, వారు పెట్టే ఇబ్బందులు తెలుపుతూ ఆఖర్లో ప్రేమ గురించి అడిగితే 'హూ ఆర్ యూ' అందిరా అంటూ వచ్చే ఫినిషింగ్ టచ్ ఆకట్టుకుంటుంది. ఈ చిత్రాన్ని ఈ నెల 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదల చేయబోతున్నారు.

## ఓటీటీలో అప్సరరాణి

# అడ్వెంచర్ థ్రిల్లర్!

- గ్లామరస్ పాత్రలతో క్రేజ్ తెచ్చుకున్న అప్సరరాణి
- ఆమె ప్రధాన పాత్రగా రూపొందిన 'తలకోన'
- క్రితం ఏడాది థియేటర్లకు వచ్చిన సినిమా
- రెంటల్ విధానంలో అమెజాన్ ప్రైమ్ లో అందుబాటులోకి




ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పై అడ్వెంచర్ థ్రిల్లర్ సినిమాలకి ఒక రేంజ్ లో క్రేజ్ ఉంది. ఈ జోనర్ లో రూపొందిన ఒక సినిమా ఈ రోజునే 'అమెజాన్ ప్రైమ్'లో అడుగుపెట్టింది... ఆ సినిమా పేరే 'తలకోన'. టైటిల్ వినగానే ఇది ఫారెస్టు నేపథ్యంలో సాగే కంటెంట్ అనే విషయం అర్థమవుతోంది. అప్సరరాణి గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందనే విషయం స్పష్టమవుతోంది క్రితం ఏడాది మార్చి 29వ తేదీన ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేశారు. దేవర శ్రీధర్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకి, సుభాశ్ ఆనంద్ సంగీతాన్ని సమకూర్చాడు. ఇతర ముఖ్యమైన పాత్రలలో అజయ్ ఘోష్, అశోక్ కుమార్, విజయ్ రంగరాజు కనిపించనున్నారు. అలాంటి ఈ సినిమా, 99 రూపాయల రెంటల్ చార్జెస్ ను చెల్లించి చూసేలా అందుబాటులోకి వచ్చింది. కథ విషయానికి వస్తే... సారా ( అప్సరరాణి) తాను అనుకున్నది సాధించడంతో, ఆ సక్సెస్ ను సెలబ్రేట్ చేసుకోవడానికి ఫారెస్టు ఏరియాలోని రిసార్ట్స్ కి వెళుతుంది. అక్కడ ఒక వ్యక్తితో ఆమెకి గొడవ జరుగుతుంది. అతను డబ్బు, పలుకుబడి ఉన్న ఒక పెద్ద మనిషి కొడుకు. అందువలన అతను 'సారా'ను వెంటాడటం మొదలు పెడతాడు. ఆ అడవి నుంచి... అతని బారి నుంచి ఆమె బయటపడుతుందా లేదా? అనేది ఆసక్తికరం.

## ఆ దర్శకుడితో రవితేజ

# సినిమా ఫిక్స్



రవితేజ ఎనర్జీ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏడాదికి మూడు సినిమాలు చేస్తే సత్తా ఉన్న నటుడు ఆయన. గత ఏడాది మిస్టర్ బచ్చన్, ఈగల్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. కానీ ఈ ఏడాది ఆయన చేతిలో ఒకటే సినిమా ఉంది. రవితేజ చేతిలో ఇప్పుడు ఒక్కటంటే ఒక్క సినిమా ఉంది. ఆ సినిమా తర్వాత సినిమా ఏంటి?అన్నది ఇప్పుడు చర్చగా మారింది. సెట్స్ మీదు ఒకటే సినిమా ఉన్నా.. క్యూలో ఓ దర్శకుడు ఉన్నారు. ఆయన చెప్పిన కథను రవితేజ ఓకే చేశారు. రవితేజతో కిషోర్ తిరుమల ఓ సినిమా చేయబోతున్నారు. ఇప్పటికే ఇద్దరి మధ్య చర్చలు పూర్తయ్యాయి. కిషోర్ తిరుమలదర్శకుడు మాత్రమే కాదు... మంచి రచయిత కూడా. రామ్ పోతినేని హీరోగా దర్శకత్వం వహించిన 'నేను శైలజ', 'ఉన్నది ఒక్కటే జిందగి', సాయితేజ్ హీరోగా తీసిన 'చిత్రలహరి' చిత్రాలు మంచి విజయం సాధించాయి. శర్వానంద్, రష్మిక జంటగా కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన 'ఆడవాళ్ళూ మీకు జోహార్లు' ఒక వర్గం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. కిషోర్ తిరుమల రచన, దర్శకత్వం మీద రవితేజకు మంచి అభిప్రాయం ఉంది. పైగా, 'పవర్' సినిమా రైటింగ్ టీంతో కిషోర్ తిరుమల ట్రావెల్ చేశారు. కొన్ని రోజుల క్రితం రవితేజను కలిసి ఆయన ఒక కథ చెప్పడం, దానికి మాస్ మహారాజ్ ఓకే చేయడం జరిగాయి. ఆల్రెడీ స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ అయ్యింది. ఈ సినిమా నిర్మాత ఎవరనేది త్వరలోనే బయటకు రానుంది. ప్రస్తుతం రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' షూటింగ్ జరుగుతోంది. మార్చి నెలకి ఈ సినిమా షూటింగ్ పూర్తవుతుంది. ఆ తర్వాత కిషోర్ తిరుమల సినిమాను సెట్స్ మీదకు తీసుకు వెళ్లాలని రవితేజ డిసైడ్ అయ్యారు. ఏప్రిల్ సెకండాఫ్ లేదా మే నెలల్లో సినిమా షూటింగ్ మొదవలయ్యే అవకాశం ఉంది.

# టైటిల్ కోసం కసరత్తులు మొదలు...



మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. తదుపరి షెడ్యూల్ కూడా త్వరలోనే మొదలు కానుంది. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఆయనపై కూడా లుక్ టెస్ట్ నిర్వహించారని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉందట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌నితీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది.'మహారాజ్' 'గరుడ' అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా 'జనరేషన్' అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. ఈ కథకు తరతరాల లింక్ ఉంది. అందుకే అలాంటి టైటిల్ యాప్ట్ అని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఏ విషయాన్నీ రాజమౌళి బయటకు రానివ్వడం లేదు. ప్రియాంక చోప్రాని ఎంచుకున్న సంగతి కూడా అధికారికంగా

## కుంభమేళా బ్యూటీ మోనాలిసా ఫస్ట్ మూవీకి

# ఎంత రెమ్యునరేషన్ తీసుకుందో తెలుసా..?

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మోనాలిసా భోస్లే ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విషయం తెలిసిందే. పూసలమ్ముకునే ఈ 16 ఏళ్ల తేనె కళ్ల సుందరి రాత్రికి రాత్రే ఇంటర్నెట్ సెన్సేషన్‌గా మారిపోయింది. డస్కీ బ్రౌన్ కలర్ లో కాంతులీనుతున్న ఆమె అందానికి ఫిదా అయిన వారు ఫొటోలు, వీడియోల కోసం ఎగబడ్డారు. దాంతో ఆమె తాలూకు వీడియోలు, ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆమె పేరు మార్మోగిపోతోంది. ఈ క్రమంలో ఆమెకు బాలీవుడ్ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. దర్శకుడు సనోజ్ మిశ్రా తన చిత్రంలో ఆమెకు అవకాశం ఇచ్చారు. 'ది డైరీ ఆఫ్ మణిపూర్' పేరుతో తెరకెక్కనున్న తన మూవీ కోసం మోనాలిసా సంతకం కూడా చేశారు. ఇప్పుడు ఆమె ఫస్ట్ మూవీ రెమ్యునరేషన్‌పై నెట్టింట జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి గాను మోనాలిసాకు రూ.21 లక్షలు రెమ్యునరేషన్‌గా అందినట్లు తెలుస్తోంది. అలాగే ఆమె స్థానికంగా బిజినెస్ ప్రమోషన్స్ కోసం రూ. 15 లక్షలతో ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. పూసలు అమ్మి రోజుకు రూ.1000



సంపాదించే ఈ బ్యూటీ ఇప్పుడు ఏకంగా లక్షల్లో ఆర్జిస్తుండటం విశేషం. దీంతో అదృష్టం అంటే ఆమెదేనని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# పుష్ప-2 థ్యాంక్స్ మీట్..

## బన్నీ ఏం మాట్లాడబోతున్నారు...



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పుష్ప 2 ది రూల్'. డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.1800 కోట్లు వసూలు చేసి రికార్డు సృష్టించింది. ఈ సినిమా విడుదలైన రోజు చోటుచేసుకున్న పరిణామాల రీత్యా చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం థాంక్స్ మీట్ కోసం ఏర్పాట్లు చేస్తోంది. శనివారం 5 గంటల నుంచి ఈ కార్యక్రమం మొదలు కానుంది. అల్లు అర్జున్, సుకుమార్, మైత్రి మూవీ మేకర్స్ టీమ్‌తోపాటు ఇతర చిత్ర బృందం ఈ కార్యక్రమంలో పాల్గొంటారని సమాచారం. సంధ్య థియేటర్ ఘటన తర్వాత బన్నీ ఏ పబ్లిక్ మీటింగ్‌కు హాజరు కాలేదు. 'తండేల్' ప్రీ రిలీజ్‌కు ఆయన వస్తారని ప్రకటించారు. కానీ గ్యాస్ సంబంధిత సమస్యతో ఈ వేడుకకి హాజరు కాలేకపోయాని అల్లు అరవింద్ తెలిపారు. ఈ క్రమంలోనే నేడు జరగనున్న థాంక్స్ మీట్‌కు అల్లు అర్జున్ హాజరుకానున్నారని వార్తలు వస్తుండటంతో అందరి దృష్టి దీనిపై పడింది. అల్లు అర్జున్ స్పీచ్‌లో ఎలాంటి అంశాలు ప్రస్తావిస్తారా అని సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. సంధ్య థియేటర్ ఘటన, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాల గురించి ఆయన సింపుల్‌గా మాట్లాడవచ్చని టాక్ నడుస్తోంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా టీమ్ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప-2 బెనిఫిట్ షో ప్రదర్శించగా డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో థియేటర్‌కు వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు ఫ్యాన్స్ ఎగబడటంతో తొక్కిసలాట జరిగింది. ఈక్రమంలో రేవతి, ఆమె తనయుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. రేవతి మృతిచెందగా.. శ్రీతేజ్ ప్రస్తుతం కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు.

## మేడ్చల్ లో బిజెపి నాయకుల సంబరాలు



**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** డిల్లి ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించడంతో శనివారం మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో నాయకులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ ఆప్ లిక్కర్ మాఫియా, కాంగ్రెస్ రౌడీల రాజకీయానికి చరమగీతం పాడి ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ ను తిరస్కరించి బిజెపికి అధికారం ఇచ్చినందుకు డిల్లి ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డీ.వీ.కిషన్ రావు, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ మండల బిజెపి అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ బీజెవైఎం అధ్యక్షులు కానుకంటి వంశీ విజయ్ వంజరి,లవంగ శ్రీకాంత్, జకట ప్రేమ్ దాస్, రాగం అర్జున్, బొజ్జ వంశీ రెడ్డి, బొజ్జ రాఘవ రెడ్డి, సాకారబోయిన వెంకటేష్, మామిల్ల నర్సింగ్ రావు, థాత్రిక లక్ష్మణ్ వంజరి, మైసరి రాజు వంజరి ,దగ్గు రాజు, డీ.సాయి, కానుకంటి వెంకటేష్ వంజరి, సదామని నరేందర్, కిస్తాపూర్ అర్జున్, జకట బాబు దాస్, గౌలికర్ మహేష్ మహేష్, మహిళా నాయకురాలు మల్లాది హేమలత రెడ్డి, పుష్ప మల్లారెడ్డి, తోట అనిత, పోతు హరి బాబూ రెడ్డి,నర్సింగ్, గోపు నాగరాజు, దోసడి రామచంద్ర రెడ్డి, విజయ్, పురుషోత్తం పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి కి వైకుంఠ వెంకటేశ్వర స్వామీ కి ప్రత్యేక అలంకరణ







**గాజువాక( ప్రశ్న న్యూస్ )** జీవీఎంసీ 65 వార్డు వాంబే శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భీష్మ ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ భక్తులకు అన్నప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ పార్థసారధి చేతుల మీదుగా అన్న ప్రసాదాలను వితరణ చేశారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ గాజువాకలో ఉత్తర ద్వారంలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందినది అన్నారు. కోరుకున్న కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామినీ భీష్మ ఏకాదశి రోజు దర్శించుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పల స్వాతి, గొరుసు రామలక్ష్మి, కె.జానకి, పండూరి సత్యవతి, బొబ్బిలి స్వాతి, ఎ. శారదమ్మ, పద్మ, ఆర్. లత, భవాని, అరుణ, చిట్టమ్మ, గౌరీ, రమ, హిమజ, మంగమ్మ, వరలక్ష్మి, శరగడం సావిత్రమ్మ, లక్ష్మమ్మ, నాగమణి, కుమారి, దశరథ్ సింగ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చడమే ప్రజా దర్బార్: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**మీ సమస్యలు తీర్చడానికి 24 గంటలు అందుబాటులో ఉంటా**



శ్రీకాళహస్తి ( ప్రశ్న న్యూస్ )శ్రీకాళహస్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ ,రెవిన్యూ సదస్సులు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహింపబడింది, ఈ సదస్సు నందు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని 4 మండలాలకు సంబంధించిన రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను ఒక్కటిగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రాగ ఎమ్మెల్యే ఆ సమస్యలను పరిశించవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి మాట్లాడుతూఇకనుంచి ప్రతి శనివారం శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గంలోని 4 మండలాలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు అధికారులు అందుబాటులో ఉంటారని ,ప్రజలు వారి సమస్యలను నేరుగా ఈ ప్రజా దర్బార్లో పరిష్కరించుకోవాల్సిందిగా ఆయన ప్రజల పిలుపునిచ్చారు. ఈ ప్రజా దర్బార్ లో దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు భోజన వసతితో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని కాబట్టి, ఈ ప్రజా దర్బార్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు.

## కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలను సవరించాలి

**కార్పొరేట్స్ కు అనుకూల బడ్జెట్ కాదు**

**కార్మికులకు అనుకూల బడ్జెట్ ఉండాలి**

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో**

**ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాను**

**విజయవంతం చేయండి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ**

**సభ్యులు చుక్క రాములు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించాలని, ఈ బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్స్ కు అనుకూలంగా ఉందని, పేదలకు, కార్మికులకు, రైతులకు అభివృద్ధి పరిచే విధంగా లేదని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. ఈరోజు మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్ లో పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 2025 - 2026 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ను పార్లమెంట్ లో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిందన్నారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలు కేటాయింపులు చూస్తే ఈ దేశంలో కార్పొరేట్లకు లాభాలు ఇస్తూ, కార్మిక వర్గానికి, రైతంగానికి, సాధారణ ప్రజలకు నష్టం చేసే పద్ధతిలో ఈ బడ్జెట్ ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . కార్మికులకు ఈరోజు 26వేల కనీస వేతనం ఇవ్వడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, మన దేశంలో అంతర్గత మార్కెట్ బలపడే అవకాశం ఉంటుందని, సరుకులకు గిరాకీ పెరిగే అవకాశం ఉంటుందని, ద్రవోల్బణం కట్టడి చేసే అవకాశం ఉంటుందన్నారు. అనేక సదుపాయాలు ఉన్నప్పటికీ కార్మికుల వేతనాలను కేంద్ర ప్రభుత్వం పెంచడానికి సిద్ధంగా లేదన్నారు. రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీల మీద, ఎరువుల మీద కోతలు పెట్టే పరిస్థితి ఉందన్నారు. రైతు ఆత్మీయ భరోసా పేరుతో ఉపాధి హామీ పథకానికి లింకు చేసి, ఎక్కువ మందికి సహాయం చేయాల్సి వస్తుందని ఉపాధి హామీ పథకంలోని జాబ్ కార్డ్ లను ప్రభుత్వం ఆన్లైన్లో లాక్ చేయడం ప్రభుత్వ చిత్త శుద్ధికి నిదర్శనం అన్నారు. దీంతో ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పని దినాలు పెంచాలని, కూలీలకు 8000 వేతనం ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పనిని పట్టణ ప్రాంతానికి విస్తరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఇప్పుడు ఏప్రిల్ నుంచి లేబర్ కోడ్స్ ను అమలు చేస్తామని చెప్పి కార్మికుల హక్కులను కాలరాసే పద్ధతి ప్రభుత్వం లో కనబడుతుందన్నారు. ప్రైవేటికరణను పెంచి, కార్పోరేట్స్ కు రాయితీలు ఇస్తూ ఉన్న ఈ బడ్జెట్ ప్రతిప్రాదనల్ని సవరించాలి. పేదలకు అనుకూలంగా ఉండే బడ్జెట్ గా ప్రతిప్రాదనల్ని సవరించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ రకమైన బడ్జెట్ కేటాయింపుల ద్వారా దేశానికి ఏమీ లాభం లేదు అన్నారు. తలసరి ఆదాయం తక్కువ ఉన్నటువంటి మన దేశంలో జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే ప్రజల ఆదాయాలు పెరిగే పద్ధతులు ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ధరలను ఎప్పటికప్పుడు కట్టడి చేస్తూ.. పేదలకు, కార్మికులకు, రైతులకు కొనుగోలు శక్తి పెంచే విధంగా బడ్జెట్లో కేటాయింపులు ఉండాలన్నారు. ప్రస్తుత ప్రతిపాదన లను కేంద్ర ప్రభుత్వం వెంటనే సవరించి, కొత్త ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ముందుకు తీసుకురావాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో 10వతేదీ నాడు హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహా ధర్నాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నాలో ప్రజా సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున కదలి వచ్చి మీ మహా ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మల్లేశం, బసవరాజు, కే. మల్లేశం, బాలమణి, జిల్లా కమిటీ సభ్యులు బాగయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకుల కోసం నిర్మించే కాటేజీల పనులు వేగవంతం చేయాలి

**కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ సమీపంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటకుల కోసం నిర్మిస్తున్న కాటేజీ నిర్మాణ పనులను సంబంధిత ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, లతో కలిసి శనివారం ఉదయం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతూ ప్రకృతి రమణీయతను ఆకలింపు చేసుకుని పర్యాటకుల మదిని ఆకర్షించే చూడ చక్కని ప్రదేశాలు కలవని ఇందులో అర్బన్ ఫారెస్ట్ పార్క్ చూడ చక్కని ప్రదేశమన్నారు. పర్యాటకుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని కాటేజీలు నిర్మాణం చేపట్టి ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లయితే ఆదాయ మార్గాలు మెండుగా ఉంటాయని తెలిపారు. మొత్తం 32 కాటేజీలు నిర్మాణం చేపట్టగా ప్రస్తుతం పది కాటేజీలు నిర్మాణం పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నాయని 22 నూతనంగా వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయన్నారు. నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధవి లత, సంబంధిత అటవీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమలానికి జై కొట్టిన ఢిల్లీ ప్రజలు

**బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ఢిల్లీ గడ్డపై కాషాయం జెండా ఎగరడంతో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా బిజెపి పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఎన్నికలు ఢిల్లీ ప్రజలు కాషాయం జెండాకు పగ్గం కట్టారు రెండవ స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఖాతా తెరవని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ ప్రజలు మోడీ సంక్షేమం పథకాలను చూసి ఆకర్షితులై కాషాయం జెండాకు జై కొట్టారు రాబోయే తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలలో బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందని మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్ ధీమా వ్యక్తం చేశారు మరియు స్థానిక సంస్థలు ఎన్నికలలో బిజెపి కార్యకర్తలు నాయకులు అందరు కలిసిమెలిసి బిజెపి పార్టీ నాయకులను గెలిపించుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని బిజెపి పార్టీ కార్యకర్తలకు మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్ పిలుపునిచ్చారు.

## రాత్రి పది తర్వాత రోడ్లపై తిరిగితే చర్యలు

**-డి ఎస్ పి నరసింహమూర్తి**

**రహదారి నిబంధనలకు ప్రజలు పోలీసులకు సహకరించాలి**



**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి వన్ టౌన్ కార్యాలయంలో డిఎస్పి నరసింహమూర్తి విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ ప్రజలు శాంతి యుతంగా జీవనం సాగించేందుకు. నూతన రూపకల్పన ప్రారంభిం చామని, ఆకతాయి చేష్టలను నిర్మూలించడానికి, ఎస్పీ ఆదేశాల.నూతన ప్రణాళిక చేపట్టామని, రాత్రి 10 గంటల తర్వాత రోడ్లపై సంచరించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, యువత ఎక్కువగా ఎటువంటి పనులు లేకపోయినా, రాత్రి పూట నగరంలో ఎక్కువగా ద్విచక్ర వాహనాలపై అతివేగంగా వెళు తున్నారని. అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు, మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తులపై పోలీసులు ఎక్కువగా దృష్టి సారించి ఉన్నామని, మద్యం తాగి వాహనాలలో సంచరించే వ్యక్తులను అరెస్టు చేస్తామని తెలియజేశారు. ప్రజలు అత్యవసర పరిస్థితిలో తప్ప రాత్రిపూట సంచరించకూడదని ప్రజలను కోరారు. రానున్నది వేసవి కాలం కాబట్టి ప్రజలు ఆరుబయట నిద్రించేటప్పుడు జాగ్రత్తగా ఉండా లని, వేసవికాలంలో ఎక్కువగా దొంగతనాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి. ప్రజలు అప్రమత్తంగా ఉండి వారి వారి నగదును సంరక్షిం చుకోవాలని కోరారు. ప్రజలు శాంతియుతంగా జీవించడానికి ఈ కార్యాచరణ చేపడుతున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించవ లసిందిగా కోరారు.పట్టణంలో భద్రతా పరమైన చర్యల్లో భాగంగా, పురువీధుల్లోని దుకాణదారులకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేస్తున్నామనీ, ప్రతి దుకాణం ముందు తప్పనిసరిగా సీసీ కెమెరాలను అమర్చాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నిబంధనను పాటించని దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీకాళహస్తిలో భీష్మ ఏకాదశి



**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి గ్రామోత్సవాన్ని కనులు పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ మరియు ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహణాలపై సరకుల రవాణ

## -మోటర్ వాహణ చట్టం ఉల్లంగన

- అస్తవ్యస్తంగా మారిన ట్రాఫిక్ సమస్య
- టూవీలర్స్, ఆటోవాలల నిర్లక్ష్యపు డ్రైవింగే కారణం
- కొన్ని మార్పులతో ద్విచక్ర వాహణాలపై సరకుల తరలింపు
- మోటూరు వాహణ చట్టానికి గండి కొట్టి ద్విచక్ర వాహణాలకు భారీగా మార్పులు
- మార్పులు చేసిన ద్విచక్ర వాహణాలపై కూరగాయలు, నిర్మాణ సామాగ్రి, గృహోపకరణ వస్తువుల తరలింపు
- వాహణాలకు మార్పుచేయడం నేరమని ద్విచక్ర వాహణా తయారిదారుల హెచ్చరికలు
- పట్టించుకోని వాహణధారులు
- టూవీలర్స్ పై సరకుల రవాణ పై కఠిన చర్యలు తీసుకోవాలి



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ నగర రోడ్లపై ట్రాఫిక్ సమస్య పరిష్కరించలేని అంశంగా మారిపోయింది. దీనిపై ఏకంగా ప్రభుత్వమే చేతులెత్తేయడం గమనించాల్సిన అంశం. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యకు కారణాలు, పరిష్కరించుకొనే మార్గాలపై సవివరంగా సమీక్షలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక పోతే రోడ్లపై ద్విచక్ర వాహణ దారుల రాష్ డ్రైవింగ్, ఆటో వాలల నిర్లక్ష్యపు ధోరణి వల్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుండగా ద్విచక్ర వాహణాలకు కొద్దిపాటి మార్పులు చేసుకొని వాటిపై భారీగా కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు, చిన్న పిల్లలు తినే తిను బండారాలను యద్దేశ్చగా తరలిస్తు ట్రాఫిక్ సమస్యలకు ముఖ్యకారణభూతులవుచున్నను ట్రాఫిక్ పోలీసులలో చలనం లేకపోవడం గమనార్హం. మోటారు వాహన చట్టం ప్రకారం ద్విచక్ర వాహణాలపై సరకుల రవాణ చేయడం నిషేధించబడింది. కాని మన ట్రాఫిక్ పోలీసుల పుణ్యమా అని టూవీలర్స్ పై నిషేదించబడిన సరకుల రవాణ చేసే వ్యాపారులతో రోడ్లపై ప్రయాణించే వాహణచోధకులకు తీవ్ర అంతరాయంగా మారింది. వాహణ చట్టాలను ఉల్లంఘించిన ద్విచక్ర వాహనాలను కొన్ని మార్పులతో క్యారేజ్ వాహనాలుగా మార్పు చేసుకొని సరకుల రవాణ చేయడం నిబందనలకు పూర్తిగా విరుద్దమైనప్పటికి సంబంధిత అధికారుల నుండి స్పందన లేదు.తమ అవసరానుగుణంగా ఒక ద్విచక్ర వాహనాన్ని కేవలం 5 - 10 వేల వరకు వెచ్చించి అక్రమ వాణిజ్య వాహనంగా మార్చి తమ కార్యకలాపాలను నిరాగటంగా కొనసాగిస్తు తోటి వాహణదారులకు చుక్కలు చూపుతున్నారు. ఈ వాహణాలతో తమకే కాకుండా రోడ్డుపై ప్రయాణించే ఇతర ప్రయాణికులకు ప్రమాధాలు కలిగిస్తున్నారు. ద్విచక్ర వాహనాల తయారీదారులు వాహనానికి మార్పులు చేయవద్దని ప్రత్యేకంగా హెచ్చరించారు, కానీ నిబందనలను ఉల్లంఘించే వారు ఈ హెచ్చరికలను ఖాతర్ చేయకపోవడం గమనార్హం. నగరంలోని శివారు ప్రాతాలలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. ఈ అక్రమ వాణిజ్య వాహానాలను కూరగాయలు, నిర్మాణ సామగ్రి, ఫర్నిచర్, ఇతర గృహోపకరణాలను రవాణా చేయడానికి ఉపయోగిస్తున్నారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఇటువంటి వాహనాలు బహిరంగంగా తయారు చేస్తుండగా జిల్లా రవాణా శాఖాధికారులుగాని ట్రాఫిక్ పోలీసులకు సోయి లేకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. మోటారు వాహన చట్టాన్ని స్పష్టంగా ఉల్లంఘించినందున అలాంటి వాహనాలను పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉంది ఇలాంటి చట్టవిరుద్ధంగా తయారు చేసిన వాహనాలపై ట్రాఫిక్ పోలీసు సిబ్బంది దృష్టి సారించాలని రోడ్లపై సంచరించే మార్పులు చేసిన వాహణాలను తనిఖీ చేసి నిబందనలను ఉల్లంఘించినట్లు నిరూపితమైతే వారిపై మోటారు వాహణ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

## బీజేపీని గెలిపించిన రాహుల్..



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. 'బీజేపీని మరోసారి గెలిపించిన రాహుల్ గాంధీకి కంగ్రాట్స్' అంటూ పోస్ట్ పెట్టారు. దీనికి రాహుల్ గాంధీ గురించి ఆయన గతంలో మాట్లాడిన ఓ వీడియోను ట్యాగ్ చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం దిశగా దూసుకుపోతున్న నేపథ్యంలోనే కేటీఆర్ ఈ పోస్ట్ పెట్టినట్లు తెలుస్తోంది.మరోసారి బీజేపీని గెలిపించిన రాహుల్ గాంధీకి కంగ్రాట్స్ అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ ఎక్స్లో ట్రెండ్ అవుతోంది. ఈ పోస్టు గతంలో తాను ఇండియా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూను కేటీఆర్ జతచేశారు. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీకి అతిపెద్ద కార్యకర్త ఎవరైనా ఉంటే అది రాహుల్ గాంధీనే అని ఎద్దేవా చేశారుఆ వీడియోలో కేటీఆర్ మాట్లాడుతూ.. 'రాహుల్ గాంధీకి బీజేపీని నిలువరించే సత్తా లేదు. ఒకవేళ ఆయనకు ఆ దమ్ము ఉంటే వెళ్లి ఉత్తర్రప్రదేశ్లో, గుజరాత్లో, బిహార్లో ఆ పార్టీతో కొట్లాడాలి. కానీ అలా చేయకుండా తెలంగాణకు వచ్చి బీజేపీని నిలువరించే సత్తా ఉన్న నేతలతో పోరాడతానంటారు. దేశంలో మోదీకి ఉన్న అతి పెద్ద కార్యకర్త రాహుల్ గాంధీనే. ఆయన లాంటి వ్యక్తి ఉన్నంతకాలం నరేంద్ర మోదీ ఏమైనా చేయలరు. ఎంతకాలమైనా దేశాన్ని పాలించగరు' అని అన్నారు. అస్త్రసన్యాసం చేసే రాహుల్ గాంధీ అసలు నాయకుడేనా? : ప్రస్తుతం దేశంలో బీజేపీని నిలువరించేవి అవి కేవలం రీజినల్ పార్టీలు, స్ట్రాంగ్ లీడర్లైన కేసీఆర్, కేజ్రీవాల్, మమతా బెనర్జీ స్టాలిన్ లాంటి వారు మాత్రమేనన్నారు. దేశమంతా భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ గుజరాత్లో ఎందుకు చేయలేదని అడిగారు. మ్యాచ్ ఫిక్సింగా లేక మోదీ అంటే రాహుల్కు భయమా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు అస్త్రసన్యాసం చేసే రాహుల్ గాంధీ అసలు నాయకుడేనా అని ఎద్దేవా చేశారు. ఇలాంటి నేత ముందుండి నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ మోదీని ఏం ఎదుర్కొంటుంది, బీజేపీని ఎలా ఓడిస్తుందని ప్రశ్నించారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం దిశగా పయనిస్తున్న నేపథ్యంలో కేటీఆర్ చేసిన ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం 12 గంటల సమయానికి బీజేపీ 45 స్థానాల్లో ఆధిక్యంతో దూసుకుపోతోంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన 36 స్థానాల మ్యాజిక్ ఫిగర్ను దాటేసింది. బీజేపీ 45 స్థానాల్లో లీడింగ్లో ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ 25 స్థానాల్లో మాత్రమే ముందంజలో ఉంది. కాంగ్రెస్తోపాటు ఇతర పార్టీలు ఇంకా ఖాతా కూడా తెరవకపోవడం గమనార్హం.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో

# ఇకపై సన్న బియ్యం

- డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో



**పాములపాడు (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ఐటీ & విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చొరవతో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకంలో ఇకపై సన్నబియ్యం అందుబాటులో ఉంటాయని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అవార్డు గ్రహీత & సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, కాలేజీలలో చదివే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం సప్లై చేయాలని మంత్రివర్గంలో చర్చ జరిగిందన్నారు. దీనికి సంబంధించిన మెనూలో తీసుకొచ్చిన మార్పులపై కేబినెట్లో వివరించిన విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు వివరించారన్నారు. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినేలా మెనూలో మార్పులపై రాష్ట్ర మంత్రివర్గంలో నారా లోకేష్ ప్రస్తావన తీసుకురావడం జరిగిందన్నారు. నారా లోకేష్ బాబు సన్నబియ్యంపై మంత్రి నాదెండ్ల మనోహర్ సహకారం కోరడం జరిగిందన్నారు.

మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను బలపరిచి, అంగీకరించిన మంత్రులందరికి నేను అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఎల్లప్పుడూ విద్యార్థుల కొరకు సన్నబియ్యం అందుబాటులో ఉంటాయని మంత్రి మనోహర్ ప్రకటించారన్నారు. రాష్ట్ర ఐటి & విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనతో ఇకపై చిన్నారులకు మరింత నాణ్యమైన భోజనం లభిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా పేద విద్యార్థుల ఆకలి తీరి, వారు బాగా చదువుకొని ఉన్నత చదువులు చదువుకోడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

## జాకీర్ హుస్సేన్‌కు రేవంత్ నివాళులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' జాకీర్ హుస్సేన్ జయంతి సందర్భగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా, దేశంలో విద్యా రంగంఅభివృద్ధికి గొప్ప కృషి చేసిన విద్యావేత్తగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఎన్నో సేవలు అందించారని ముఖ్యమంత్రి గారు కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క , ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలకు రంగం సిద్ధం

## - ఇళ్ల యజమానులకు నోటీసులు జారీ - అంబర్ పేట డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)** అంబర్ పేట నియోజకవర్గం లో జోరుగా జరుగుతున్న అక్రమ నిర్మాణాల పై చర్యలకు రంగం సిద్ధమైంది అనుమతులు లేకుండా అనుమతులకి విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపడతామని అంబర్ పేట్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ తెలిపారు.

దళారులను నమ్మవద్దని అనుమతులు ఉన్నా లేకున్నా మున్సిపల్ అధికారులతో మేము మాట్లాడి మీ ఇంటి నిర్మాణానికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపే వ్యక్తులను నమ్మవద్దని అలాంటి వ్యక్తులు ఎవరైనా మీ వద్దకు వచ్చి అక్రమ నిర్మాణాలకు మేము అండగా నిలబడతామని తెలిపితే వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొట్టి అక్రమ నిర్మాణాల వద్ద డబ్బులు వసూలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అక్రమ నిర్మాణాల చేపట్టే వారిని సహించేది లేదని అన్నారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నోటీసులకు స్పందించకుండా నిర్లక్ష్యం చేస్తే అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు చేపట్టిన చూస్తూ ఊరుకోమని మారుతి దివాకర్ హెచ్చరించారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా అన్నారు. రాజకీయ నాయకుల అండదండతో కొంతమంది అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అంబర్ పెట్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ తెలిపారు.




# కేజ్రీవాల్ అధికార దాహమే ఓటమికి కారణం

## - అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు చేశారు. తన మాజీ శిష్యుడు అరవింద్ కేజ్రీవాల్ అధికార దాహమే ఆమ్ ఆద్మీ పార్టీని ముంచేసిందని విమర్శించారు. ఆప్ ఎదుర్కొంటున్న ప్రస్తుత దారుణ పరాభవానికి ముమ్మాటికీ కేజ్రీవాల్ వైఖరే కారణమని మండిపడ్డారు. అవినీతి రహిత పాలన అందిస్తానని అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్.. అటుపై అధికార దాహంతో చేసిన పనులతో ఢిల్లీ ఓటర్లు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని పేర్కొన్నారు. మూడు పర్యాయాలు ఢిల్లీ సీఎం సీటులో కూర్చున్న కేజ్రీవాల్ పై ఢిల్లీలోనే కాదు దేశవ్యాప్తంగా అవినీతి ఆరోపణలు వచ్చాయని అన్నా హజారే గుర్తుచేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీలో స్కాం ఆరోపణలు కేజ్రీవాల్ తో పాటు ఆమ్ ఆద్మీ పార్టీకి మచ్చగా మారాయని చెప్పారు. అందుకే ఢిల్లీ ఓటర్లు కేజ్రీవాల్ ను ఓడించారని అన్నా హజారే చెప్పుకొచ్చారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించిన అన్నా హజారేకు మద్దతుగా కేజ్రీవాల్ తన ఉద్యోగాన్ని వదులుకుని మరీ వెంటనడిచారు. అన్నా హజారేకు శిష్యుడిగా అవినీతిపై పోరాడారు. ఆ తర్వాత ఉద్యమాన్ని తన చేతుల్లోకి తీసుకుని దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారు. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి తొలి ఎన్నికల్లోనే చెప్పుకోదగ్గ స్థానాలను గెల్చుకుని కాంగ్రెస్ సాయంతో సీఎం సీట్లో కూర్చున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ తీసుకున్న పలు నిర్ణయాలపై రాజకీయంగా విమర్శలు వ్యక్తం కావడం, లిక్కర్ స్కాంలో జైలుపాలవడం తదితర కారణాలు ఆప్ ను ఓడించాయని అన్నా హజారే అభిప్రాయపడ్డారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588